ఈనాడు నిజామాబాద్

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు


ఉచిత పరీక్ష



న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

పేదలకు వైద్య సేవలను మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా అందించేందుకు ముందుకు వస్తోంది. పరీక్షలు చేయించుకొన్న వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. తద్వారా సదరు వ్యక్తి ఎక్కడినుంచైనా వైద్య సేవలు పొందే అవకాశం కల్పించనున్నారు.

ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ వైద్య సంస్థలు 448 ఉన్నాయి. ప్రైవేటు ఆస్పత్రులు 220 వరకు ఉన్నాయి. ఆయా ఆస్పత్రుల పరిధిలో నిత్యం ఆరోగ్య పరీక్షల నిమిత్తం వచ్చే వారు 10వేల మంది వరకు ఉంటారని అంచనా. ఇక దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు ఉభయ జిల్లాల్లో 42,550 మంది ఉన్నారు. ఒక రోగి తన చికిత్స నిమిత్తం వ్యాధి తీవ్రతను బట్టి ఒక్కో వైద్యుడిని సంప్రదిస్తుంటారు. తద్వారా తరచూ వైద్య నివేదికలను మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం వైద్యులకు చూపించాల్సి వస్తోంది. డివిజన్ నుంచి జిల్లాకేంద్రాలకు అక్కడి నుంచి రాజధానికి వైద్య చికిత్సల నిమిత్తం వెళుతుంటారు. అయితే వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ప్రత్యేక కేంద్రాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. మధుమేహం, రక్తపోటుకు ప్రధానంగా తరచూ పరీక్షలు అవసరం. మూత్ర, రక్త పరీక్షల ద్వారా ఆయా వ్యాధుల తీవ్రతను తెలుసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వ్యాధి నిర్ధారణ పరీక్షల కేంద్రం (డయాగ్నస్టిక్స్) ఏర్పాటుతో రోగుల కష్టాలకు తెరపడినట్లేనని భావిస్తున్నారు.



అన్నీ ఆన్‌లైన్

◆ ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో వైద్య సేవలను ఎలక్ట్రానిక్ ఆరోగ్య సమాచారం ద్వారా ఏకతాటి పైకి **(మిగతా 2లో)**

కొత్త పాలనాధీశులు

న్యూస్‌టుడే, ప్రగతిభవన్

నిజామాబాద్ జిల్లాలో నాలుగు నెలల ఇన్‌ఛార్జి కలెక్టర్ పాలనకు తెరపడింది. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఏఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇందులో భాగంగా నిజామాబాద్ కలెక్టర్‌గా ఎంఆర్‌ఎం రావు వస్తున్నారు.. బోధన్ ఉప కలెక్టర్‌గా అనురాగ్ జయంతి రానున్నారు.



- ◆ నిజామాబాద్ కలెక్టర్‌గా ఎంఆర్‌ఎం రావు
- ◆ జేసీగా కొనసాగనున్న రవీందర్‌రెడ్డి
- ◆ బోధన్‌కు కొత్త సబ్ కలెక్టర్ నియామకం


నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్త కార్యదర్శిగా పని చేస్తున్న ఎంఆర్‌ఎం రావు **(మిగతా 2లో)**


పాతాళానికి పరుగు

- ● పడిపోతున్న భూగర్భజలాలు
- ● నిరంతరాయంగా బోర్లు నడిస్తే జల సంక్షోభం తప్పదు
- ● యాసంగి సాగుపై ప్రభావం చూపే ఆస్కారం

ఈనాడు, నిజామాబాద్

జిల్లాలో భూగర్భ జలాలు క్రమంగా పాతాళం వైపు పరుగులు తీస్తున్నాయి. నవంబరులో -2.63 మీటర్ల దిగువకు పడిపోగా డిసెంబరు నాటికి -2.93 నమోదైంది. రానున్న రోజుల్లో భూగర్భ జలాలు మరింత దిగువకు పడిపోయే ముప్పు పొంచి ఉంది. ఎండల తీవ్రత జనవరి నుంచి క్రమంగా పెరగడం వీటిపై సహజంగా ప్రభావం చూపుతుంది. మే నాటికి భూగర్భ జలాలు ఆందోళనకర **(మిగతా 2లో)**





గత నెలలో నీటి మట్టం ఆందోళనకర స్థాయిలో నమోదైన మండలాలు నీటిమట్టం (మీటర్లలో)

మోటార్లు కాలిపోయే ముప్పు ...

నీరు అవసరం లేదని బోరు నిలిపేస్తే భూమిలో ఉన్న నీటి ధారలు పరిసర ప్రాంతాల్లో ఉన్న బోర్ల వైపు మరలుతాయనే ఆందోళన రైతుల్లో నెలకొంది. దీంతో బోర్లు నిరంతరాయంగా నడిపించుకునే పరిస్థితి నెలకొంది. జిల్లాలో ప్రస్తుతం ఉన్న బోరుబావులన్నిటికీ ఆటో స్టార్టర్లు ఉన్నాయి. వీటిని తొలగించాలని విద్యుత్తుశాఖ అధికారులు చెబుతున్నా ఇప్పటి వరకు ఒక్కటి కూడా తీసేయలేదు. బోర్లలో నీటి లభ్యత తగ్గిపోయి ఖాళీ మోటారు ఆడితే కాలిపోయే ముప్పు నెలకొంది. రానున్న రోజుల్లో మోటార్లు కాలిపోయే సంఘటనలు భారీగా నమోదయ్యే ఆస్కారం ఉంది.

పట్టిపట్టి నీరు వస్తోంది



వాస్తవానికి రెండు నెలల నుంచి పొలంలోని బోరులో నీరు తగ్గింది. నాలుగు రోజుల క్రితం తక్కువ నీరైనా ఆగిపోకుండా వచ్చేది. ప్రస్తుతం నీరు గుక్కిస్తూ వస్తోంది. విడతల వారీగా కరెంటు ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదనిపిస్తోంది. నిరంతరాయంగా విద్యుత్తు ఉండటంతో బోర్లలన్ని పని చేస్తున్నాయి. నీరు అవసరం లేదని ఆపేస్తే భూగర్భంలో నీటి ధారలు వేరే బోర్ల వైపు మరలిపోతాయన్న భయంతో బోర్లు నడిపిస్తున్నారు. దీంతో నీటి లభ్యత తగ్గిపోయి బోర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. **- సురకంటి రాజేశ్వర్**



ఇంటింటికి స్వచ్ఛమైన నీరు

ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాన్సువాడ మండలం దేశాయిపేట్‌లో మిషన్ భగీరథలో భాగంగా ఇంటింటికి మంచి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జేసీ సత్తయ్య, ఆర్డీవో రాజేశ్వర్, ఎంపీపీ రేష్మాబేగం తదితరులు ఉన్నారు.

- న్యూస్‌టుడే, బాన్సువాడ గ్రామీణం

తూకం తప్పుతోంది

ప్రజాపంపిణీ వ్యవస్థ కోసం ప్రభుత్వం లక్షలు వెచ్చిస్తోంది.. అయినా లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదు... ఇటీవల కొత్తగా ఈ-పాస్ విధానాన్ని తీసుకొచ్చారు... ప్రతి రేషన్ దుకాణానికి అధునాతన(ఎలక్ట్రిక్) కాంటాలను సరఫరా చేశారు. బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రేషన్ డీలర్లు గోనె(గన్నీ) సంచిని పావుగా వినియోగించుకొంటున్నారు. ఎలక్ట్రిక్ కాంటాపై ఖాళీ గోనె సంచిని ఉంచి.. తూకంలో సున్నా వచ్చేలా చేసి లబ్ధిదారుకు రావాల్సిన బియ్యాన్ని మొత్తంగా తూకం వేయాలి. ఎక్కడా అలా జరగడం లేదు. డీలర్లు గోనె(గన్నీ) సంచితో సహా లబ్ధిదారుకు రావల్సిన బియ్యాన్ని తూకం వేసి ఇస్తున్నారు. ఒక్కో గొనె సంచి బరువు 450 గ్రాముల నుంచి 560 గ్రాముల వరకు ఉంటుంది. అంటే ఒక్కో లబ్ధిదారు నుంచి డీలర్లు బస్తా బరువు బియ్యాన్ని దండుకుంటున్నారు. లబ్ధిదారులు తమ వెంట సంచులను తెచ్చుకుంటున్నా.. వాటిని కాదని కొంచెం మందంగా ఉన్న.. బరువు ఎక్కువగా ఉన్న గోనె సంచిని చూసి దానిలోనే బియ్యం పోసి తూకం వేస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రతి రేషన్ దుకాణంలో ఇదే పరిస్థితి నెలకొంది. **- న్యూస్‌టుడే, మాచారెడ్డి**



ఉచిత పరీక్ష

(మొదటి పేజీ తరువాయి) రానున్నాయి.

- రోగికి సంబంధించిన చికిత్స, ఎక్స్‌రే, స్కానింగ్ చిత్రాలతో పాటు నిర్ధారణ పరీక్షల వివరాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఆన్‌లైన్‌లో భద్రపరచనున్నారు.
- రోగి వివరాలను ఆధార్‌తో అనుసంధానం చేస్తారు.
- పూర్తి పేరు, చిరునామా, చరవాణి సంఖ్య, ఈ మెయిల్, బ్యాంకు ఖాతా, పాన్ నంబరు, ఓటరు గుర్తింపు కార్డు, ఫోటోలు తదితర సమగ్ర సమాచారాన్ని అనుసంధానం చేయనున్నారు.
- ఏ ఆస్పత్రికి వెళ్లినా చిటికెలా రోగి తాలూకు సమాచారం పొందే వీలు కలగనుంది.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు బాలకిషన్. స్వస్థలం సదాశివనగర్ మండల కేంద్రం. మధుమేహంతో సతమతమవుతున్నారు. ప్రతి నెలా రక్త పరీక్షలకు రూ. 800-రూ.1000 వరకు వెచ్చిస్తున్నారు. ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాన్ని ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ పరంగా ఉచిత సేవలందిస్తే డబ్బులు ఆదాతో పాటు మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో ఆసుపత్రులు

ప్రాంతీయాస్పత్రులు:	4
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు:	42
సీహెచ్‌సీలు:	16
ఆరోగ్య ఉపకేంద్రాలు:	402
ప్రైవేటు ఆస్పత్రులు:	220
ప్రభుత్వాసుపత్రులో ప్రతి నెల వచ్చే రోగులు:	16500
ప్రైవేటు ఆస్పత్రుల్లో:	12,550

వైద్య సేవల్లో మార్పులపై దృష్టి :

డా. అజయ్‌కుమార్, జిల్లా ఆస్పత్రుల పర్యవేక్షణాధికారి



వైద్య సేవల్లో మార్పులు అవసరం. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. తద్వారా రోగులకు వైద్యం సులువవుతోంది. దీనికి తోడు ఎలక్ట్రానిక్ ఆరోగ్య సమాచారం ప్రక్రియ పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు చేపట్టనున్నారు. ఈచ్ఆర్ ప్రక్రియ ద్వారా రోగి తాలూకు సమగ్ర వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది. వైద్యులకు మెరుగైన వైద్యం అందించేందుకు దోహదపడనుంది. వైద్య సేవల విషయంలో ఇక కంగారు పడక్కర్లేదు. ఈ నిర్ణయం అమలైతే రోగులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది.

కొత్త పాలనాధీశులు

(మొదటి పేజీ తరువాయి) రానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఎంఆర్‌ఎం రావు నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా రానున్నారు. ప్రస్తుతం జేసీ రవీందర్‌రెడ్డి ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త కలెక్టర్ రాకతో ఈయన జేసీగా కొనసాగనున్నారు. ఎంఆర్‌ఎం రావు 2007 మిజోరాం క్యాడర్ ఐఏఎస్‌కు చెందిన వారు. గతంలో నార్త్ దిల్లీలో విధులు నిర్వహించినట్లు తెలిసింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణకొచ్చారు.

యోగితా రాణా బదిలీ కావడంతో

నిజామాబాద్ కలెక్టర్‌గా పని చేసిన కలెక్టర్ యోగితా రాణా 2017 ఆగస్టు 16న హైదరాబాద్‌కు కలెక్టర్‌గా బదిలీ అయ్యారు. అప్పటి నుంచి సంయుక్త కలెక్టర్ రవీందర్‌రెడ్డికి ఇన్‌ఛార్జి కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. కలెక్టర్, జేసీగా రెండు పోస్టుల్లో సమర్థంగా పని చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ భూదస్త్రాల ప్రక్షాళనను జిల్లాలో పటిష్ఠంగా చేపట్టారు. 2017 డిసెంబర్ 25 వరకు పూర్తి చేస్తామని లక్ష్యం పెట్టుకోగా రెండు రోజుల ముందే జిల్లాలో పూర్తి చేశారు.

ఉప కలెక్టర్ సిక్తాపట్నాయక్ బదిలీ

బోధన్: బోధన్ ఐఏఎస్ అధికారిణి సిక్తాపట్నాయక్ బదిలీ అయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) అదనపు కమిషనర్‌గా ఆమెను పంపుతూ మంగళవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2014 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అయిన సిక్తాపట్నాయక్ శిక్షణ ముగించుకొని గత సంవత్సరం డిసెంబర్ 2న బోధన్ ఉప కలెక్టర్‌గా మొదటి పోస్టింగ్ అందుకొని ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఒడిశాకు చెందిన ఆమె తెలంగాణ క్యాడర్ ఐఏఎస్ అధికారిణిగా పనిచేస్తున్నారు.

మరో యువ ఐఏఎస్ రాక

సిక్తాపట్నాయక్ స్థానంలో అనురాగ్ జయంతి అనే యువ ఐఏఎస్ అధికారి బోధన్ ఉప కలెక్టర్‌గా నియమితులయ్యారు. 2015 బ్యాచ్‌కు చెందిన ఆయన శిక్షణ పూర్తి చేసుకొని మొదటి పోస్టింగ్‌తో వస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఆయన తెలంగాణ క్యాడర్ అధికారిగా ఎంపికయ్యారు. గతంలో ఎస్‌బీఐ బ్యాంకులో పనిచేశారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో భువనేశ్వర్ ఐఐటీలో పట్టభద్రుడు. సివిల్ సర్వీస్‌లో 55 ర్యాంకు పొందిన ఆయన ప్రస్తుతం 27 ఏళ్ల యువకుడు.

పాతాళానికి పరుగు



కనకయ్య పొలంలో సన్నటి ధారలా వస్తున్న నీరు

నీటి లభ్యత తగ్గిపోయింది

- కనకయ్య, మంథని, ఆర్మూరు మండలం

నా పొలంలో రెండు, పక్క పొలంలో రెండు మొత్తం నాలుగు బోర్లు ఉన్నాయి. గతంలో రెండు వేర్వేరు షిఫ్టుల్లో విద్యుత్తు సరఫరా అయ్యేది. దీనికి అనుగుణంగా రెండు బోర్లు మాత్రమే పని చేసేవి. నీరు పుష్కలంగా వచ్చేది. నాలుగైదు రోజుల నుంచి నిరంతరాయంగా 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. దీంతో నాలుగు బోర్లు ఒకే సారి ఏకధాటిగా పనిచేస్తున్నాయి. దీని ప్రభావం నీటి లభ్యతపై చూపుతోంది. బోర్లలో నీటి ధార తగ్గిపోయింది. రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. వరి నాట్లు వేసే విషయంలో సందిగ్ధతకు గురవుతున్నా.

(మొదటి పేజీ తరువాయి) స్థాయికి పడిపోవడం రివాజు. ఈ సారి మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి తెరపైకి వచ్చింది. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేయడం కారణంగా మోటార్లు నిరాటంకంగా నీటిని తోడేస్తున్నాయి. ఈ పరిమాణం భూగర్భజలాలు వేగంగా పాతాళానికి చేరుకునే ముప్పు ఏర్పడుతోంది. నాలుగు రోజుల నుంచి అక్కడక్కడా బోరు బావుల్లో నీటి లభ్యతపై మెల్లగా ప్రభావం చూపుతోంది. పక్కపక్కనే ఉన్న బోర్లలో నీటి లభ్యత తగ్గిపోయింది. కొన్ని ప్రాంతాల్లో బోర్లలో నీరు పట్టి పట్టి వస్తోంది. విడతల వారీగా విద్యుత్తు సరఫరా ఉన్నప్పుడు పక్కపక్కన బోర్లున్నా కొన్నింటికే కరెంటు సరఫరా అయ్యేది. మిగతా వాటికి ఉండేది కాదు. దీంతో కొన్ని బోర్లే నడిచేవి. నీరు సంతృప్తికరంగా వచ్చేది. ప్రస్తుతం అన్ని బోర్లు పని చేయడంతో నీటి ధార తగ్గిపోతోంది. అవసరం ఉన్నా లేకపోయినా బోర్లు నడుస్తుండటంతో భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పుడిప్పుడే దీని పరిణామాలు వెల్లడవుతున్నాయి. ఈ నెలాఖరుకు మరింత క్లిష్ట పరిస్థితి కళ్లకు కట్టే ఆస్కారం ఉందని భూగర్భ జల వనరుల నిపుణులు చెబుతున్నారు.

యాసంగి సాగుపై ప్రభావం.....

ప్రస్తుత సీజనులో అధిక విస్తీర్ణంలో వరి సాగవుతుంది. ఇప్పటి వరకు జిల్లాలో 16,842 హెక్టార్లలో సాగైంది. నిజాంసాగర్, అలీసాగర్, గుత్ప ఎత్తిపోతల కింద నీటి పారుదల సౌలభ్యం ఉండటంతో దాదాపు 65 వేల హెక్టార్లలో వరికి నీటి కొరత తలెత్తే ఆస్కారం ఉండదు. బోరు బావుల కింద సాగయ్యే 35 వేల హెక్టార్ల వరి పంటకు మాత్రం నీటి కొరత తలెత్తే ముప్పు పొంచి ఉందని స్పష్టంగా వెల్లడవుతోంది. ప్రస్తుతం రైతులు పూర్తి స్థాయిలో నాట్లు వేసే అంశంపై సందిగ్ధతకు లోనవుతున్నారు. జనవరిలోనే నీటి లభ్యత తగ్గిన నేపథ్యంలో ఏప్రిల్ వరకు పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళనతో ఉన్నారు. ఇది సాగు విస్తీర్ణంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఒక వేళ సాగు చేసినా ఎండలు ముదిరేకొద్దీ భూగర్భ జలాలు తగ్గిపోయి, బోర్లు ఎండి పంట దెబ్బ తినే ఆస్కారం ఉంటుందని తేటతెల్లమవుతోంది.

జిల్లాలో నీటి మట్టాల తగ్గుదల మీటర్లలో (మూడు నెలల్లో)

అక్టోబరు 2017 :	-0.01
నవంబరు 2017 :	-2.63
డిసెంబరు 2017 :	-2.90

జనవరి 2018 : - 3.75 మీటర్లకు పడిపోయే ఆస్కారం ఉంటుందని అంచనా.

☛ జనవరి 2015 నుంచి జనవరి 2016 వరకూ -6.16 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి.

జనవరి 2016 నుంచి జనవరి 2017 వరకూ + 10.40 మీటర్లలో ఉన్నాయి.

☛ నవంబరులో 2017లో 9.33 మీటర్లలో జలాలు ఉండగా, డిసెంబరు కల్లా 10.01 మీటర్లకు పడిపోయాయి. ఈ నెలాఖరుకు 11 మీటర్లకు పైబడి దిగువకు వెళ్లే ఆస్కారం ఉంది.

యాసంగిలో పంటల సాగు విస్తీర్ణం

పంట	హెక్టార్లలో
వరి	16,842
మొక్కజొన్న	4,647
ఇతర పంటలు	18,439

☛ వరి లక్ష హెక్టార్లలో సాగవుతుందని అంచనా. ఇప్పుడిప్పుడే నాట్లు వేయడం ఊపందుకుంది. ఇందులో 35 వేల హెక్టార్లలో సాగు బోరు బావుల కింద సాగవుతుంది.

కమిషనరేట్‌లో డీజీపీ పర్యటన

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నెల 3 లేక 4, 5 తేదీల్లో జిల్లా పర్యటనకు రావొచ్చని సమాచారం. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఖరారు కాలేదు. డీజీపీ పర్యటన సమాచారం నేపథ్యంలో పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. కమిషనరేట్‌ను పూర్తి హంగులతో సిద్ధం చేస్తున్నారు. డీజీతో పలు కార్యక్రమాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన ప్రదేశంలో సీసీ కెమెరాలను ప్రారంభించే అవకాశం ఉంది. 'గల్ఫ్ సెల్' ఏర్పాటులో భాగంగా తయారు చేసిన అవగాహన కరపత్రాలను విడుదల చేయించనున్నారు.

వర్ష ది ఆత్మహత్య కాదు... హత్యే

ప్రాథమిక దర్యాప్తులో డీఎస్పీ వెల్లడి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి ఘంటావారివీధిలో సోమవారం ఉరివేసుకుని వివాహిత యువతి బాణావతు వర్ష ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై మంగళవారం పోలీసు అధికారులు స్పందించారు.

వర్షది ఆత్మహత్య కాదని హత్యేనని తమ ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు జంగారెడ్డిగూడెం డీఎస్పీ చిటికిన మురళీకృష్ణ తెలిపారు. తహశీల్దార్ టిఈ.మైఖేల్‌రాజు, స్థానిక సీఐ పెయ్యల రాజేష్, ఎస్సై సీహెచ్.వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. వర్ష ఆమె భర్త కైలాష్ అద్దెకు ఉంటున్న ఇంటిని తనిఖీ చేశారు. స్నానాలగదిలో గాని, బయట గాని ఆత్మహత్య చేసుకొనేందుకు వీలైన ఆధారాలేమీ లభించలేదన్నారు. అనంతరం ఆయన వర్ష బంధువులతో మాట్లాడారు. పోస్టుమార్టం గదిలో ఉంచిన వర్ష మృతదేహాన్ని పరిశీలించారు. ముఖ్యంగా మెడపై ఉరేసుకున్న చారికలు లేవని గుర్తించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కైలాష్‌కు ఏడు నెలల కిందట వర్షతో వివాహం జరిగాక అతనికి సిండికేట్ బ్యాంకులో ఉద్యోగం వచ్చిందన్నారు. దీంతో అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తూ వచ్చాడన్నారు. మద్యపానానికి అలవాటు పడ్డాడన్నారు. 31 రాత్రి తాగిన మత్తులో ఇంటికి వచ్చి గొడవ పెట్టుకుని ఆమెను కొట్టాడని, ఆ సంఘటనలో తగలరానిచోట దెబ్బతగలడంతో ఆమె మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నట్లు చెప్పారు. వర్ష తల్లిదండ్రులు తాము అనుకున్న విధంగా వివాహ సమయంలోనే కట్నం ఇచ్చామని ఇతర గృహావసరాల సామగ్రి కూడా పంపించినట్లు చెప్పారని డీఎస్పీ వెల్లడించారు. కైలాష్‌పై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు చెప్పారు. తహశీల్దార్ సమక్షంలో వర్ష మృతదేహానికి పంచనామా జరిపించి బంధువులకు అప్పగించారు. భర్త కైలాష్‌ను అదుపులోకి తీసుకుని విచారించనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి



మృతిచెందిన బూస లింగం

మాచారెడ్డి, న్యూస్‌టుడే: మాచారెడ్డిచౌరాస్తాలోని వార సంతలో మంగళవారం బూస లింగం అనే వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. మండలంలోని లచ్చాపేట గ్రామానికి చెందిన బూస లింగం కూరగాయల కోసం సంతకు వచ్చారు. కూరగాయలు కొంటున్న సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తన చరవాణిని లాక్కొని పారిపోయాడని, 'అయ్యో నా సెల్‌ఫోన్ అంటూ అరుస్తూ ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు' అని స్థానికులు చెబుతున్నారు. సెల్‌ఫోన్ చోరీ వల్ల హఠాన్మరణం పొందాడా, గుండెపోటుతో మృతి చెందాడా అనే విషయం తెలియడం లేదు. ఈ విషయమై ఎస్సై కృష్ణమూర్తిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

ఆసుపత్రిలో అలముకున్న విషాదం

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: ఊట్లపల్లి ముత్యాలమ్మ గుడి సమీపంలో సోమవారం విద్యుదాఘాతానికి గురైె బాన్సువాడలోని ఒకేషనల్ కళాశాల విద్యార్థి సందీప్ మృతి చెందగా, గుండ సతీష్ తీవ్రగాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న విషయం విదితమే. సందీప్ తల్లిదండ్రులు విఠల్, లక్ష్మిల రాక అనంతరం అతని మృతదేహానికి మంగళవారం వైద్యులు శవపరీక్షలు నిర్వహించారు. మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రత్యేక వాహనంలో మృతుడి స్వగ్రామం బిచ్కుంద మండలం వజీద్‌నగర్‌కు తరలించారు. ఇదిలాఉండగా ప్రమాదానికి గురైన వాహనంలో ప్రయాణించిన 9మంది విద్యార్థులంతా సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకూ అశ్వారావుపేటలోనే ఉన్నారు. తోటి స్నేహితుడి మృతిని జీర్ణించుకోలేకపోతున్నారు. నిన్నటివరకూ తమ మధ్య ఆడుతూ పాడుతూ తిరిగిన స్నేహితుడు తిరిగిరాని లోకాలకు వెళ్లాడని ఆ విద్యార్థులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఇదిలాఉండగా పోలీసులు బాన్సువాడ రేణుక ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెల్లుట్ల మహేందర్, డ్రైవరు సూరా సాయిపై విద్యార్థి తండ్రి విఠల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

జిల్లాలో రహదారుల పరిస్థితి (కిలోమీటర్లలో)

89	రాష్ట్ర రహదారులు
598	ప్రధాన జిల్లా రహదారులు
590	గ్రామీణ రహదారులు
1277	మొత్తం కిలోమీటర్లు



వేయి కోట్లకు తూట్లు

- మళ్లీ రోడ్డెక్కుతున్న దమ్ముచక్రాలు
- కొరవడిన పర్యవేక్షణ

రహదారిపై దమ్ముచక్రాలతో నడుస్తున్న ట్రాక్టర్

న్యూస్‌టుడే, ఇందూరు

నాట్లేసే సమయం వచ్చిందంటే రహదారులకు గడ్డుకాలం వచ్చినట్లే. ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత మంజూరై ప్రారంభమైన రోడ్లు ముణ్నాళ్ల ముచ్చట అవుతున్నాయంటే ప్రధాన కారణం దమ్ముచక్రాలు. వీటిని రోడ్లపై నియంత్రించాలని ఏటా యంత్రాంగం, ప్రభుత్వం ప్రకటనలిచ్చి, సూచిక బోర్డులపై రాసి వదిలేస్తున్నారు. జిల్లాలో ఏడాదికాలంగా రూ.1084.56 కోట్ల రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఇందులో ఇప్పటికే సగానికి పైగా పూర్తయ్యాయి. పదికాలాలు ఉండవలసిన రోడ్లు చిన్న తప్పిదానికి, నిర్లక్ష్యానికి ఛిద్రమవుతున్నాయి. అంత జరిగిన తర్వాత అయ్యో అనుకోవడం తప్పా యంత్రాంగం చేసేదేమి లేదు.

పంచాయతీరోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లపై దమ్ముచక్రాలు తిరగకుండా సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు పర్యవేక్షిస్తుండాలి. గతంలో ప్రభుత్వం స్థానికంగా ఉండే గ్రామ రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు కూడా పర్యవేక్షించాలని ఆదేశించింది. నేరుగా వాహనం సీజ్ చేసి, బాధ్యులకు అపరాధ రుసుము వేసే బాధ్యతను అప్పజెప్పింది. కానీ కింది స్థాయి సిబ్బంది స్థానికంగా ఉండకపోవడం, చూసీచూడనట్లు వ్యవహరించడంతో ట్రాక్టర్ యజమానులు ఆడిందే ఆటైంది.


జిల్లాలో ఏడాదికాలంగా రహదారులకు కేటాయించిన నిధులు

పంచాయతీరాజ్ పరిధిలో..

☆ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 6 పనులకు సంబంధించి	రూ.42.50 కోట్లు
☆ గ్రామీణ రోడ్ల నిర్మాణం పథకం (సీఆర్ఆర్) కింద 182 చోట్ల	రూ.114.69 కోట్లు
☆ గ్రామీణ రోడ్ల మరమ్మతులు (ఎంసీఆర్) కింద 214 పనులకు	రూ.89.15 కోట్లు

ఆర్ అండ్ బీ పరిధిలో..

2016-17 ప్లాన్ కింద 5 పనులకు	రూ. 106.90 కోట్లు
జీవోఆర్‌టీ-129 కింద 7 పనులకు	రూ. 108.50 కోట్లు
జీవోఆర్‌టీ-130 కింద 28 పనులకు	రూ. 301.35 కోట్లు
జీవోఆర్‌టీ-131 కింద 15 పనులకు	రూ. 73.30 కోట్లు
పీరియడ్ రెనివల్స్ కింద 57 పనులకు	రూ. 157.49 కోట్లు
కోర్నెట్ వర్క్ కింద 6 పనులకు	రూ. 19.25 కోట్లు
నాబార్డు కింద 6 పనులకు	రూ. 18.43 కోట్లు
సీఆర్ఎఫ్ కింద 4 పనులకు	రూ. 53 కోట్లు



రైతులను చైతన్యం చేసేదెప్పుడు..?

కొన్ని గ్రామాల్లో ట్రాక్టర్ యజమానులు దమ్ముచక్రాలు పట్టీలు అమర్చుకుంటున్నారు. మరికొన్ని చోట్ల రోటోవేటర్లనే ఆశ్రయిస్తున్నారు. ఇంకొన్ని చోట్ల పంట పొలాలకు వెళ్లిన తర్వాతనే చక్రాలు బిగించుకుంటున్నారు. కానీ అనేక మంది మాత్రం దర్జాగా నడిరోడ్డుపై తీసుకెళ్తున్నారు. ఎవరు చూడరని తెల్లజామునే తెచ్చి దినమంతా పొలాల్లో దింపి మళ్లీ రాత్రుళ్లు రోడ్డుపై నుంచే తీసుకెళ్తున్నారు. రహదారిపై నడిపిస్తే రూ.5 వేల అపరాధ రుసుము ఉందని తెలిసినా యంత్రాంగం పర్యవేక్షణ లేకపోవడంతో బరితెగిస్తున్నారు.

దొరికిన కంటి తుడుపు చర్యలే..

రోడ్డుపై దమ్ముచక్రాలు నడుస్తున్నాయని తెలిసినా గానీ స్థానిక యంత్రాంగం కంటితుడుపు చర్యలతో వదిలేస్తోంది. ఏటా మండలానికి రెండంకెల కేసులు దాటడం లేదంటే సంబంధిత అధికార యంత్రాంగం పర్యవేక్షణ, చిత్తశుద్ధి ఇట్టే అర్థమవుతోంది. చాలా చోట్ల వాహనం పట్టుబడిన తర్వాత రాజకీయ ఒత్తిళ్లతో వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



రోడ్డుపై ఏర్పడిన గీతలు

ఏం చేస్తే బాగుంటుందంటే..

- అవగహన రాహిత్యం లేకుండా ట్రాక్టర్ యజమానులను పిలిచి నిబంధనలు వివరించాలి.
- స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి చైతన్యం కలిగించాలి.
- ట్రాక్టర్లకు దమ్ముచక్రాలు అమర్చకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలి.
- కేజ్‌వీల్స్ తయారీదారులను ఇందులో భాగస్వామ్యం చేస్తూ బాధ్యులను చేయాలి.
- ఏ గ్రామ శివారులో రోడ్డు ధ్వంసమైందో అక్కడ సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలి.
- సర్కారు కూడా రాయితీపై దమ్ముచక్రాలు ను ఇవ్వకుండా పూర్తిగా నిషేధించాలి. వాటి స్థానంలో రోటోవేటర్లను ఇవ్వాలి.



కేక్ కట్ చేస్తున్న జిల్లా జడ్జి కె.సుజన

జిల్లా కోర్టులో నూతన సంవత్సర వేడుకలు

నిజామాబాద్ న్యాయవిభాగం న్యూస్‌టుడే: నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టులో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా జడ్జి కె.సుజన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరు విజయం సాధించాలన్నారు. గత సంవత్సరం న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలను సాధించామని, ఈసారి కూడా అలాగే సాధించుకుందామన్నారు. అనంతరం జిల్లా జడ్జి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది టక్కర్ హన్మంత్‌రెడ్డి, ఆర్.ఎస్.ఎల్.గౌడ్, విఘ్నేశ్, ప్రేమ్‌శాంతి కూమార్, కిరణ్‌కుమార్‌గౌడ్, మధుసూదన్‌రావు, అదనపు కోర్టు పి.పి.లు రత్నాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నీటి విడుదల నిలిపివేత

పోచంపాడ్, (మెండోరా), న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాల్వలైన కాకతీయ, సరస్వతి కాలువలకు మంగళవారం సాయంత్రం నుంచి నీటి విడుదలను నిలిపివేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 1076.10 అడుగులు, ప్రస్తుత నీటినిల్వ 42.452 టీఎంసీలు. ప్రాజెక్టు నుంచి లక్ష్మీకాలువకు 250 క్యూసెక్కులు, అలీసాగర్ గుత్ప ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. గతేడాది ఇదేరోజు ప్రాజెక్టులో 1087.50 అడుగుల (74.506 టీఎంసీలు) నీరు నిల్వ ఉండేదన్నారు.

నిలిచిన విద్యుదుత్పత్తి

కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల నిలిచిపోవడంతో మెండోరా మండలంలోని పోచంపాడ్ జల విద్యుత్తుకేంద్రంలో ఉత్పత్తిని నిలిపివేసినట్లు డీఈ శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్రంలో ఇప్పటి వరకు 22.3233 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి జరిగినట్లు వెల్లడించారు.

ఇంటి వద్దకే బ్యాంకు సేవలు

ఖలీల్‌వాడి, న్యూస్‌టుడే: బ్యాంకుమిత్రల ద్వారా ఇంటి వద్దకే బ్యాంకు సేవలు అందించే సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆంధ్రాబ్యాంకు డీజీఎం పి.వి.వి. సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పెద్దబజార్‌లోని ఆంధ్రాబ్యాంకు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం సత్యనారాయణ మాట్లాడారు. 70 సంవత్సరాల వయస్సు పై బడిన వారు, దివ్యాంగుల కోసం ఈ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటి నుంచే నగదు సేకరించి బ్యాంకుల్లో జమచేయడం, బ్యాంకు చెక్కులు, వోచర్లు బ్యాంకులో అందజేయడం, డీడీలు, జీవన ధ్రువపత్రాలు సమర్పించడం వంటివి చేయడం జరుగుతుందని చెప్పారు. ఇలాంటి సేవలను పొందడానికి గాను వినియోగదారుడు బ్యాంకుకు వచ్చి ఒప్పంద పత్రం అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అప్పారావు, బడాబజార్ బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్యాంకు డీజీఎం సత్యనారాయణ

వెల్‌నెస్ సెంటర్ కోసం స్థలం పరిశీలన

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: ఉద్యోగులు, జర్నలిస్టులకు అవసరమైన వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు కోసం స్థలాన్ని ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. అక్షరప్రణాళిక భవన పక్కన గల పాత రెవెన్యూ భవనాన్ని పరిశీలించారు. టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అలుకి కిషన్ ఆయన ఉంట ఉన్నారు. వెల్‌నెస్ సీఈవో పద్మ బుధవారం జిల్లా కేంద్రానికి రానుంది. పాత రెవెన్యూ భవన్‌లోనే వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసే అవకాశం ఉంది.



పాత రెవెన్యూ భవనాన్ని పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు వినతి

నిజామాబాద్ సిటీ, న్యూస్‌టుడే: మిషన్ భగీరథ పనులు ఒక వైపు మాత్రమే చేపట్టడం ద్వారా జాతీయ రహదారులపై ఉన్న తమ భూములు కోల్పోవలసి వస్తోందని మోర్తాడ్‌కు చెందిన రైతులు వాపోయారు. మంగళవారం వారు కలెక్టరేట్‌కు వచ్చి ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పైపులైన్ పనులు ఆపివేయాలని ఆర్డీవో, తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరారు.

ఫీజు రీయంబర్స్‌మెంటు విడుదల చేయాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: బకాయి ఫీజురీయంబర్స్‌మెంటు విడుదల చేయాలని డిమాండు చేస్తూ మంగళవారం జిల్లాకేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బాలరాజు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బకాయిపడిన రూ.1600 కోట్ల ఫీజురీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సుధీర్, ప్రవీణ్, నవీన్, తిరుపతి పాల్గొన్నారు.



ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ ప్రతినిధులు

బోధన్

ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు

ఎడపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రజా ఫిర్యాదులను తహసీల్దార్ లత స్వీకరించారు. రెండు ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ వివరించారు. కాగా మండల స్థాయి అధికారులు ప్రజావాణికి హాజరుకావడం లేదని, వచ్చే ప్రజావాణికి సైతం రాకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. విద్యాశాఖ, పంచాయతీ, నీటిపారుదలశాఖ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

జానకంపేటలో గోరుముద్ద

జానకంపేట(ఎడపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం గోరుముద్ద కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు మొదటిరోజు సర్పంచి దశరథ్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వినియోగంలోకి రాని పెగడాపల్లిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం


ప్రారంభోత్సవానికి నోచుకోని ఐసీడీఎస్ భవనం


నిరుపయోగంగా ఆచన్‌పల్లిలోని గ్రామ పంచాయతీ భవనం

లక్షలు వెచ్చించారు..
లక్షణంగా వదిలేశారు

ఫోకస్


శ్రీనివాసనగర్‌లోని నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం

బోధన్ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల సౌకర్యార్థం రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు వృథాగా మారాయి. బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో రూ.30 లక్షలతో నిర్మించిన ఐసీడీఎస్ కార్యాలయ భవనం గతేడాది కాలంగా ప్రారంభోత్సవానికి నోచుకోకుండా వృథాగా మారింది. అలాగే పెగడాపల్లిలో వైద్యసేవలు మరింత మెరుగుపర్చేందుకు రూ.50 లక్షలతో నిర్మించిన రెండో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసేవలు అందక ఆరోగ్య కేంద్రం మూతపడి వృథాగా మారింది. ఆచన్‌పల్లి, శ్రీనివాసనగర్‌లో రూ.13 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోలేవు. సంబంధిత అధికారులు అలసత్వం వీడి రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు నివేదిస్తున్నారు.

పల్లెకబుర్లు

రాంపూర్(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: రాంపూర్ శివారులో మంగళవారం ఏఈవో సాయిలు వరి పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం వరికి ఆకుచుట్టు పురుగు ఉద్ధృతి ఉందని నివారణకు ఫ్లూబెండిమిడ్20 డబ్ల్యూజి అనే మందును ఎకరాకు 80 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

బోధన్ గ్రామీణం: మండలంలోని నాగన్‌పల్లి, హంగర్గ, భవానిపేట్, జాడి, ఖాజాపూర్, కుమ్మన్‌పల్లి గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహిస్తామని ఈవోపీఆర్డీ రాజేశ్వర్ తెలిపారు.


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బహుజన విద్యార్థులు

దళితులపై దాడిని నిరసిస్తూ ఆందోళన

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం బహుజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై అరగంట పాటు రాస్తారోకో నిర్వహించి భజరంగ్ దళ్, హిందూ సంఘాల దిష్టిబొమ్మను దహనం చేశారు. భాజపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహారాష్ట్రలోని బీమాకోరేగాం గ్రామంలో దళితులు 1818 సంవత్సరం యుద్ధంలో గెలుపును స్మరిస్తూ ఏటా జనవరి 1న చేపట్టే విజయోత్సవ సంబురాలను అడ్డుకుని దళితులపై భజరంగ్, భాజపా నేతలు దాడులకు పాల్పడటం సరికాదన్నారు. దళితులపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి డల్లాసురేష్, బహుజన విద్యార్థి సంఘం నాయకులు అనిల్, అరుణ్, ఉమేష్, చింటు, నాగరాజు, సాయికుమార్ పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

కబ్జా స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

మంగళ్‌పాడ్(ఎడపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామ పంచాయతీ స్థలం కబ్జాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పలువురు గ్రామస్థులు నిరసన చేపట్టారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారన్నారు. గ్రామంలోని డంపింగ్‌యార్డును కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టడంపై గతంలో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరారు. మానిక్యాల సత్యాగౌడ్, చేపల నగేష్, గంగాధర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపం.. పింఛన్‌కు శాపం

ఎడపల్లి, న్యూస్‌టుడే: వృద్ధులు పింఛన్ లబ్ధిపొందేందుకు సాంకేతిక లోపం శాపంగా మారుతోంది. వృద్ధుల వేలిముద్రలను బయోమెట్రిక్ యంత్రాలు స్వీకరించకపోవడంతో గ్రామ కార్యదర్శులు వారి వేలిముద్రలు సమర్పించి పింఛను అందిస్తున్నారు. ఇందులోనూ వృద్ధులకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామ కార్యదర్శులు వేలిముద్రలకు సైతం సాంకేతిక లోపాలు అటంకం కలిగిస్తున్నాయి. యంత్రాలకు సిగ్నల్ సక్రమంగా రాకపోవడంతో పంపిణీలో తీవ్ర జాప్యం ఎదురవుతోంది. ఈ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని వృద్ధులు వేడుకుంటున్నారు.

సంక్షేమ ఫలాలతో అభివృద్ధి చెందాలి

రెంజల్, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని యాదవులు అభివృద్ధి చెందాలని యాదవ సంఘం జిల్లాధ్యక్షుడు నరేష్ యాదవ్ పిలుపునిచ్చారు. రెంజల్ మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సంఘ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేసీఆర్ యాదవుల సంక్షేమాన్ని కోరి గొర్రెలు పంపిణీ చేశారన్నారు. ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత యాదవుల సమస్యల పరిష్కారానికి జిల్లా సంఘం అందుబాటులో ఉంటుందన్నారు. ఐక్యతగా ఉండాలని సూచించారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకుని, సన్మానించారు. సమావేశంలో జిల్లా నాయకులు ముత్తయ్యయాదవ్, మల్లేష్‌యాదవ్, రవియాదవ్ ఉన్నారు.

నూతన కమిటీ సభ్యులు

యాదవ సంఘం మండలాధ్యక్షుడిగా లింగంయాదవ్(దూపల్లి), ప్రధాన కార్యదర్శిగా సాయిలుయాదవ్(రెంజల్). కోశాధికారిగా విజయ్‌యాదవ్(తాడ్‌బిలోలి), ఉపాధ్యక్షులుగా రాధాకృష్ణయాదవ్(నీలా), గంగన్నయాదవ్(బోర్గాం), రమేష్‌యాదవ్(కందకుర్తి), దీపయాదవ్(బోర్గాం), సంయుక్త కార్యదర్శులుగా కృష్ణయాదవ్(వీరన్నగుట్ట), కిషన్‌యాదవ్(నీలా), గోవింద్‌యాదవ్(రెంజల్), గంగాధర్‌యాదవ్(దూపల్లి), అంజనీబాయి(నీలా), కార్యనిర్వాహకుడిగా శంకర్‌యాదవ్(దూపల్లి), సలహాదారులుగా సుదర్శన్‌యాదవ్(దూలప్లి), విఠల్‌యాదవ్(నీలా) ఎన్నికయ్యారు.


ఎన్నికైన సంఘ సభ్యులను సన్మానిస్తున్న జిల్లాధ్యక్షుడు నరేష్‌యాదవ్

అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలి మృతి

దర్యాపూర్(నవీపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని దర్యాపూర్ అంగన్‌వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు సుజాత అనారోగ్యంతో మృతి చెందారు. ఐసీడీసీ మండల పర్యవేక్షకురాలు ప్రమీల తెలిపిన వివరాల ప్రకారం.. దర్యాపూర్‌లోని 210 నంబరు కేంద్రం బాధ్యతలు చూస్తున్న సుజాత కొంత కాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారన్నారు. సోమవారం రాత్రి ఆమె అరోగ్య పరిస్థితి విషమించడంతో ఇంటి వద్దే మృతి చెందారన్నారు. పదేళ్లుగా అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలిగా సుజాత విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు.


సమావేశమైన పద్మశాలి సంఘ సభ్యులు

పద్మశాలీల అభివృద్ధికి చేయూతానివ్వాలి

సాటాపూర్(రెంజల్), న్యూస్‌టుడే: పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందించాలని మండల సంఘం సభ్యులు తీర్మానించారు. సాటాపూర్ గ్రామంలో మంగళవారం సంఘం మండలాధ్యక్షుడు దేవీదాస్ అధ్యక్షతన సమావేశమై సభ్యులు పలు తీర్మానాలు చేపట్టారు. ప్రభుత్వం చేనేత పరిశ్రమను ప్రోత్సహిస్తూ వడ్డీ లేని రుణాలు అందించాలని, నిరుద్యోగ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో సభ్యులు గంగాధర్, సంతోష్, నితిన్, శ్రీను తదితరులు ఉన్నారు.

చదువే భవిష్యత్తుకు పునాది

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చదువు భవిష్యత్తుకు పునాదని హైదరాబాద్‌లోని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఉర్దూ మాధ్యమంలో చదువుతున్న విద్యార్థులకు సైతం మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. చదువు మధ్యలో ఆపేయకుండా లక్ష్యం సాధించేంత వరకు కొనసాగించాలన్నారు. అనంతరంఎంఐఎం ఆధ్వర్యంలో ముద్రించిన పదో తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఆయన విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఏంఈవో గణేశ్‌రావు, పార్టీ మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ ఖాదర్, హర్షద్ ఖురేషీ, ఎస్ఎంసీ అధ్యక్షుడు షేక్ సలాం, నాయకులు అలీమొద్దిన్, అర్షద్ హుస్సేన్, తజ్‌ముల్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థినికి స్టడీ మెటీరియల్ అందిస్తున్న నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్

పార్టీ బలోపేతం (కార్యకర్తలతోనే

సాటాపూర్(రెంజల్), న్యూస్‌టుడే: పార్టీ బలోపేతంలో కార్యకర్తల కృషి కీలకమని ఎంఐఎంకు చెందిన నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్‌హుస్సేన్ మినార్ పేర్కొన్నారు. నవీపేట నుంచి బోధన్ వెళ్తూ మంగళవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో కొద్దిసేపు ఆయన ఆగారు. స్థానిక ఎంఐఎం కార్యకర్తలు ఇంతియాజ్, సయ్యద్‌అన్వర్ సాటాపూర్ కూడలివద్ద టపాసులు కాల్చి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పార్టీ అంశాలపై ఎమ్మెల్యే వారితో చర్చించారు. సమావేశంలో షకీల్‌మహముద్, లయిక్‌బేగ్, షేక్‌ఖాన్, సయ్యద్‌అహ్మద్ తదితరులు ఉన్నారు.

నవీపేట సమాచారం

నవీపేట గ్రామీణం, న్యూస్‌టుడే:

జన్నేపల్లి, రాంపూర్, నిజాంపూర్, నాళేశ్వర్, అబ్బాపూర్ (బీ)(నవీపేట గ్రామీణం): ఆయా గ్రామాల్లో బుధవారం పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు ఉంటాయని ఈవోపీఆర్డీ హరిసింగ్ మంగళవారం తెలిపారు.

నాడాపూర్, జన్నేపల్లి(నవీపేట గ్రామీణం): నాడాపూర్, జన్నేపల్లిలో 626 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చామని పశువైద్యాధికారి రతన్ మంగళవారం తెలిపారు.

రాంపూర్(నవీపేట గ్రామీణం): మండలంలోని రాంపూర్‌లో కొత్తగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులకు పీఆర్ ఏఈ శ్రావణ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు.

బోధన్

న్యాయస్థానంలో వేడుకలు

బోధన్, న్యూస్‌టుడే: బోధన్ కోర్టు ప్రాంగణంలో మంగళవారం కొత్త సంవత్సరం వేడుకలు నిర్వహించారు. బార్ కౌన్సిల్ అధ్యక్షుడు వీఆర్‌దేశాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి ఈశ్వరయ్య కేక్ కోశారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మరో న్యాయమూర్తి వింధ్యానాయక్, బార్ సభ్యులు ఇంద్రకరణ్, సమ్మయ్య, శంకర్, ఫయాం తదితరులు ఉన్నారు.

గ్రామసభల్లో సమస్యల వెల్లువ


బర్దీపూర్‌లో గ్రామసభ నిర్వహణ


రెంజల్‌లో తీర్మానాలు చదివి వినిపిస్తున్న కార్యదర్శి యాదగిరి

బెల్లాల్(బోధన్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఆచన్‌పల్లి, సాలూర, సంగం, బర్దీపూర్, ఎరాజ్‌పల్లి, సంగం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో సమస్యలు వెల్లువెత్తాయి. గ్రామపంచాయతీ సిబ్బంది నిర్దేశించిన రోజుల్లో పారిశుద్ధ్య పనులు చేయించాలని, అన్ని కాలనీల్లో వీధి దీపాల ఏర్పాటు, మురుగుకాల్వలు, సీసీ రహదారుల నిర్మాణం చేపట్టాలని స్థానికులు గ్రామసభ దృష్టికి తీసుకొచ్చారు. ఈవోపీఆర్డీ రాజేశ్వర్ బెల్లాల్‌లోని గ్రామసభకు హాజరై మాట్లాడారు. సమస్యలను గ్రామసభల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో సర్పంచులు వీరభద్రరావు, గంగామణి, జానకీ, సుభాషిణి, సంజీవ్, పంచాయతీ కార్యదర్శులు హన్మంత్‌రావు, షహనాజ్, హన్మాండ్లు, హరీష్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానాలు

బోర్గాం, కూనేపల్లి, కందకుర్తి(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని రెంజల్, బోర్గాం, కందకుర్తి, కూనేపల్లి గ్రామాల్లో సర్పంచులు సవిత, రమేష్, యాదవరావు, లక్ష్మణ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రామసభల్లో ప్రజలు పలు తీర్మానాలు చేపట్టి కార్యదర్శులకు అందజేశారు. తాగునీటి సమస్యతోపాటు మురుగుకాల్వల నిర్మాణం, విద్యుత్తు స్తంభాల ఏర్పాటు, అంగన్‌వాడీ భవనాలకు ప్రహరీల నిర్మాణం వంటి పనులకు తీర్మానాలు చేశారు. నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగించుకొని పథకం సదుద్దేశాన్ని చాటాలని కార్యదర్శులు యాదగిరి, శివచరణ్, రఘురాం, శ్రీకాంత్ ప్రజలను కోరారు. బోర్గాంలో ఇందిరమ్మ కాలనీలో మొరంరోడ్డు పనులకు రూ.లక్ష వెచ్చించేందుకు సర్పంచి రమేష్ అంగీకారం తెలుపగా మిగతా డబ్బులను కాలనీవాసులు భరించేందుకు ముందుకొచ్చారు. రెంజల్‌లో అంగన్‌వాడీ చుట్టూ ప్రహరీ, ఆరోగ్య ఉపకేంద్రం వద్ద విద్యుత్తు, తాగునీటి సరఫరా వ్యవస్థ మెరుగుపరచడం, కందకుర్తిలో నిలిచిపోయిన మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రజలు కోరారు.

మంగళ్‌పాడ్(ఎడపల్లి): మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. పాలకులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆందోళన చేశారు. కనీస మౌలిక సదుపాయాలు కరవై ఇబ్బందులు పడుతున్నా సమస్యలను పరిష్కరించేందుకు పాలకులు చొరవ చూపడం లేదని వాపోయారు. పంచాయతీ అభివృద్ధి పనులు, ఖర్చు, నిల్వలపై లెక్కలు సైతం బహిర్గతం చేయడం లేదని సభలో పలువురు గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. సర్పంచి రేఖ, ఉపసర్పంచి ముత్యం, ఎంపీటీసీ పోశెట్టి, పంచాయతీ కార్యదర్శి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

యంచ, బినోల, సిరన్‌పల్లి(నవీపేట గ్రామీణం): మండలంలోని యంచ, బినోల, సిరన్‌పల్లిలో మంగళవారం గ్రామసభలు తూతూ మంత్రంగా నిర్వహించారు. పలు అభివృద్ధి పనుల కోసం తీర్మానాలు చేసి మమ అనిపించారు. నవీపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సభకు గ్రామస్థులు నామమాత్రంగా హాజరుకావడంతో వెలవెలబోయింది. కార్యక్రమంలో సర్పంచి కపిల, నోడల్ అధికారి సచ్చిదానంద్, కార్యదర్శి విజయ్‌కుమార్, పలువురు వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


నవీపేటలో గ్రామస్థులు లేక వెలవెలబోతున్న గ్రామసభ

కాలం విలువ చాలా ప్రధానం


కాలమానిని ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్

బోధన్, న్యూస్‌టుడే: కాలం విలువను తెలుసుకొని ప్రణాళికలు వేసుకుంటే అద్భుత ఫలితాలు వస్తాయని సబ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం కాలమానిని ఆవిష్కరించారు. కొత్త సంవత్సర వేడుకలు ఎంత ఉత్సాహంగా చేసుకుంటామో అదే రీతిలో ఆచరణాత్మక ప్రణాళికలు వేసుకోవాలన్నారు. బోధన వృత్తికి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. విద్యార్థులను యాంత్రిక విధులు వీడి ప్రత్యేకత చాటాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో డివిజన్‌ను ప్రథమ స్థానంలో నిలబెట్టాలన్నారు. పీఆర్టీయూ పట్టణ అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి ఖైరాన్, లలిత, శ్రీనివాసరెడ్డి, వీరప్ప, ఖుర్షీద్ తదితరులు ఉన్నారు.

చెరువు నీటి విడుదల

బోర్గాం(రెంజల్), న్యూస్‌టుడే: మండలంలోని బోర్గాం చెరువు నుంచి మంగళవారం సర్పంచి గొజ్జరమేష్ రైతుల సమక్షంలో సాగునీటిని విడుదల చేశారు. చెరువులో ఆశించిన స్థాయిలో నీరు లేకపోవడంతో ఆయకట్టు పరిధిలో ఈ రబీలో ఒకప్రాంతం పరిధిలోనే 50 ఎకరాల్లో వరిపంట సాగు చేసేందుకు రైతులు ఒప్పందం చేశారు. ఈ మేరకు ఆయన తూము ద్వారా నీటిని విడుదల చేశారు. తమ చెరువుల్లోకి సాగర్‌నీరు వచ్చే విధంగా రెవెన్యూ అధికారి తోపాటు సిబ్బంది చొరవ చూపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పుట్టినాగన్న, రాజన్న, బాజీరాం, సాయిలు, గంగాధర్ తదితరులు ఉన్నారు.

మందకృష్ణకు మద్దతుగా రిలే దీక్షలు

బోధన్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా హైదరాబాద్‌లో మందకృష్ణమాదిగ చేపట్టిన ఉపవాస దీక్షలకు మద్దతుగా బోధన్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. మంగళవారం అంబేడ్కర్ చౌరస్తాలో ప్రారంభమైన దీక్షలో నాయకులు గంగాధర్, తిమ్మప్ప, సురేష్, శంకర్, నర్సింలు, నర్సింగ్‌రావు, లక్ష్మణ్, పోశెట్టి, సాయిలు, రాజు కూర్చున్నారు. శిబిరాన్ని సందర్శించిన జాతీయ కార్యదర్శి మానిక్కోళ్ల గంగాధర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ వర్గీకరణ విషయంలో చిత్తశుద్ధి చాటాలని కోరారు. 5వ తేదీ వరకు దీక్షలు కొనసాగుతాయన్నారు.

స్వచ్ఛంద సేవలతో ఆత్మసంతృప్తి

బోధన్, న్యూస్‌టుడే: సమాజానికి చేసే స్వచ్ఛంద సేవలు జీవితానికి ఆత్మసంతృప్తినిస్తాయని బోధన్ ఏసీపీ రఘు అన్నారు. మంగళవారం అమ్మానాన్న ట్రస్టు వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆస్తులెన్ని ఉన్నా నిస్వార్థంతో చేసే సేవలే మన్ననలు పొందుతాయన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసి నిరాదరణగా వదిలేసేవారు ఒకప్పుడు వారి అభివృద్ధి కోసం కన్నవారుపడిన శ్రమను గుర్తు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ గంగాధర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రభాకర్, ట్రస్టు వ్యవస్థాపకుడు వాసుబాబు ఉన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.


వృద్ధులకు దుప్పట్లు అందిస్తున్న ఏసీపీ రఘు తదితరులు

24 గంటల విద్యుత్తుతో వ్యవసాయ పండుగ


క్షీరాభిషేకం చేస్తున్న మార్కెట్ పాలకులు

బోధన్, న్యూస్‌టుడే: రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరాతో ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చారని మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు ముంతాజ్ అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయం ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేకున్నా రైతుల ప్రయోజనాన్ని గమనంలోకి తీసుకొని గొప్ప నిర్ణయాన్ని అమలు చేశారన్నారు. కాళేశ్వరం నీళ్లు వచ్చాక వ్యవసాయ రంగం మరింత వృద్ధి చెందుతుందన్నారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కార్యదర్శి సాయిబాబాగౌడ్, సభ్యులు ఉన్నారు.

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్ననాయకులు

ఎడపల్లి, న్యూస్‌టుడే: రైతు పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మండల తెరాస నాయకులు కొనియాడారు. మండల కేంద్రంలోని విద్యుత్తు ఉపకేంద్రం ప్రాంగణంలో మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరాను స్వాగతిస్తూ క్షీరాభిషేకం చేశారు. నాయకులు గణపతిరెడ్డి, మల్కారెడ్డి, శంకర్‌నాయుడు, రాచర్ల శేఖర్‌రాజు, దొడ్డి శ్రీనివాస, రమణాగౌడ్, సత్యాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై సర్వే

మంగళ్‌పాడ్(ఎడపల్లి), న్యూస్‌టుడే: ఎడపల్లి మండలం మంగళ్‌పాడ్ గ్రామంలో టీమాస్ ఫోరం నాయకులు మంగళవారం ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధ్యయనం చేశారు. మౌలిక సదుపాయాలు, అందుతున్న సంక్షేమ పథకాలు తదితర వాటిపై సర్వే నిర్వహించారు. సర్వే నివేదికతో గ్రామ ప్రజాప్రతినిధులతో చర్చించనున్నట్లు టీమాస్ ఫోరం నాయకులు వివరించారు. నాయకులు జంగం గంగాధర్, పెద్దులు, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.


సమస్యలపై సర్వే చేపడుతున్న నాయకులు

కాలం ఎంతో విలువైంది


కాలమానిని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

ఎడపల్లి, న్యూస్‌టుడే: కాలం ఎంతో విలువైందని కాలాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లత అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ నూతన సంవత్సర కాలమానిని తహసీల్దార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. కాలం విలువను విద్యార్థులకు వివరించాలన్నారు. మండల విద్యాధికారి సత్యనారాయణ, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, అభిమన్యు, సభ్యులు గంగాకిషన్, గోవర్ధన్, శంకర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు అల్పాహారం

ఠాణాకలాన్(ఎడపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని ఠాణాకలాన్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం పది విద్యార్థులకు ప్రేరణ పేరుతో అల్పాహారం అందజేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పది విద్యార్థులకు అల్పాహారం అందించారు. ప్రధానోపాధ్యాయుడు సుశీల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంత.. మురుగు తంటా

ఎడపల్లి, న్యూస్‌టుడే: ఎడపల్లి మండల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారాంతపు సంతకు వచ్చే ప్రజలకు తంటాలు తప్పడం లేదు. ఇక్కడకు మండలంలోని 14 గ్రామాల ప్రజలు వచ్చి క్రయ, విక్రయాలు సాగిస్తుంటారు. రూ.2.30 లక్షలకు తైబజార్ వేలంపాటలో సంత నిర్వహణ దక్కించుకున్నారు. అయితే నిర్వహణపై పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో సంతకు వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థానికంగా ఉన్న కాల్వల నుంచి మురుగునీరు ఏకంగా సంతలోకి ప్రవహిస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి సంతలో మౌలిక వసతులు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


సంతలో మురుగునీరు

ఘనంగా సాయి భజన

భిక్కనూరు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలో సాయిసత్సంగ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయిభజన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సాయిరథాన్ని గ్రామంలో ఊరేగించారు. భజనలు, కోలాటాలు చేసుకుంటూ శోభాయాత్రను ముందుకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో శ్రీసాయి సేవ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజు, సాయిసత్సంగ్ భక్తులు సత్యనారాయణ, రాంరెడ్డి, సిద్దగిరి, రాజన్నపంతులు, బాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రథాన్ని లాగుతున్న భక్తులు

సంక్షేమ శాఖల కార్యాలయాల్లో వేడుకలు

కామారెడ్డికలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని సంక్షేమ శాఖల కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకల్ని నిర్వహించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సంబరాల్ని జరిపారు. కేక్ కోసి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు దేవీదాస్, ప్రేమ్‌కుమార్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రేవంత్, ప్రతినిధులు నర్సింహ్మారావు, సహదేవ్, శ్రీధర్, వెంకటాద్రి, జీవన్, సుధ, తాహెన్ గుప్తా, విలియం తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోసి వేడుకలు చేసుకుంటున్న సంక్షేమ శాఖల అధికారులు

మార్కెట్‌కు కొత్త పసుపు

● ప్రతిభ రకానికి నిరాశ ● అత్యవసరంగా సమావేశమైన ఛైర్‌పర్సన్

నిజామాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: పసుపు కొత్త పంట మార్కెట్‌కు వచ్చేసింది. స్వల్పకాలిక ప్రతిభ రకం మిగతారకాలతో పోలిస్తే నెల రోజులు ముందుగానే కోతకు వస్తుంది. ఆ పంట ఇప్పుడే నిజామాబాద్ మార్కెట్ యార్డుకు తరలివచ్చింది. మంగళవారం ప్రతిభ రకం కొమ్ము 1,248 క్వింటాళ్లు, మండ 287 క్వింటాళ్లు కొనుగోళ్లు జరిగాయి. అయితే ఈ రకానికి కొనుగోలుదారుల నుంచి స్పందన కరవైంది. గిట్టుబాటు ధర, ఇతర రకాలతో పోలిస్తే క్వింటాలుకు రూ. 1,200-2,500 వరకు తక్కువగా ఉంటోంది. పాత పసుపునకు ప్రస్తుతం క్వింటాలు రూ. 6,800-7,926 దాకా పలికింది. జిల్లాతో పాటు పరిసర నిర్మల్, జగిత్యాల జిల్లాల నుంచి కూడా రైతులు ఇక్కడికే సరకు తీసుకొస్తారు. ఇప్పటి నుంచి రానున్న మూడు నెలలపాటు నిత్యం వేలాది క్వింటాళ్ల పసుపు కొనుగోళ్లు జరుగుతాయి. ఈ నేపథ్యంలో ధరల ఒడిదొడుకులపై మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ దివ్య కులచారి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.



మార్కెట్‌కు వచ్చిన పసుపు

ఎండబెట్టుకొని తెస్తేనే గిట్టుబాటు

ప్రస్తుతం మార్కెట్‌కు వస్తున్న ప్రతిభరకం పచ్చి సరకు కాకుండా ఎండబెట్టుకొని తీసుకురావాలని ఛైర్‌పర్సన్ దివ్య కులచారి రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రద్ధానంద్‌గంజ్‌లోని కార్యాలయంలో సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి స్వరూపారాణి, మార్కెట్ అధికారులు, సిబ్బంది, కమీషన్ ఏజెంట్లు, కొనుగోలుదారులతో కలసి అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పసుపు మార్కెట్ కావడంతో రైతులు ఎంతో ఆశతో ఇక్కడికి సరకు తీసుకొని వస్తారన్నారు. అయితే వారికి గిట్టుబాటు ధర ఇచ్చే విషయంలో వ్యాపారులు లోపాయికారీగా వ్యవహరించవద్దని సూచించారు. ఎలాంటి సరకుకు ఎంత ధర ఇస్తారనేది ముందే ఒక అవగహనకు రావాలని, దీంతో రైతులకు స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందని అధికారులకు తెలిపారు. పంటను పూర్తిగా పరిపక్వత వచ్చిన తర్వాత, ఎండబెట్టి తేమశాతం లేకుండా నాణ్యమైనది తీసుకుని వస్తే మంచి ధర ఇచ్చే అవకాశం ఉంటుందని వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు వివరించారు. రానున్న రోజుల్లో పసుపు రైతుల నుంచి ఫిర్యాదులు అందకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధరలను నియంత్రణలో ఉంచాలని, ఒక్కసారి సరకు వచ్చినప్పుడు పతనం కాకుండా చూడవలసిన బాధ్యత యంత్రాంగంపై ఉంటుందని ఛైర్‌పర్సన్ ఆదేశించారు. కొనుగోలుదారులు, సిబ్బంది కుమ్మక్కైతే చర్యలుంటాయని హెచ్చరించారు.

మంగళవారం పసుపు కొనుగోళ్లు క్వింటాళ్లలో ఇలా..

రకం	గరిష్ఠ ధర	కనిష్ఠ ధర
ప్రతిభ రకం కొమ్ము	6,722	4,228
ప్రతిభ రకం మండ	6,288	4,228
పాతపసుపు కొమ్ము	7,926	6,812
పాతపసుపు మండ	7,575	6,858



అధికారులు, కమీషన్ ఏజెంట్లతో సమావేశమైన ఛైర్‌పర్సన్ దివ్య, కార్యదర్శి స్వరూపారాణి



ఆలయంలో పూజలు చేస్తున్న దంపతులు

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కామారెడ్డి గ్రామీణం, న్యూస్‌టుడే: కామారెడ్డి మండలం దేవునిపల్లి రమాసత్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం దంపతులు సామూహిక సత్యనారాయణ వ్రతాలు చేపట్టారు. పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయ అర్చకులు విశేషంగా పూజలు చేశారు. అర్చకలు సత్యనారాయణ కథ చరిత్రను వివరించారు. నిట్టులింగం ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు గిరిధర శర్మ, ఆలయకమిటీ ప్రతినిధులు కాసర్ల రవీందర్, సోమేశ్వరావు, నారాయణరావు, రాజుపాటిల్, రాజేశం, సుధాకర్, రాజారాం, రమణ తదితరులు పాల్గొన్నారు.

12 గంటల విద్యుత్తు చాలని తీర్మానం

మాచారెడ్డి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తు సరఫరా అవసరం లేదని.. కేవలం 12 గంటలు సరిపోతుందని మాచారెడ్డిలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్తు సరఫరా వల్ల భూగర్భజలం కొద్ది రోజుల్లోనే పాతాళానికి చేరి.. కర్షకులకు నీటి కష్టాలు ఎదురవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో భాగంగా గొట్టపు మార్గాల ఏర్పాటు కోసం గ్రామంలో రోడ్లన్నీ తవ్వేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గుత్తేదారును అక్కడికి పిలిపించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేసుకోవాలని చెప్పారు. సభలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు శంకర్, అస్లాం, పతిగౌడ్, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



మాచారెడ్డి గ్రామ సభలో మాట్లాడుతున్న ఉపసర్పంచి అలీఖాన్

గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి

ఆర్మూర్, న్యూస్‌టుడే: గల్ఫ్‌బాధితులను ఆదుకోవాలని ప్రవాస భారతీయుల హక్కుల, సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు తెలిపారు. బతుకుతెరువు కోసం గల్ఫ్‌దేశాలకు వెళ్లిన వారు తగిన ఉపాధిలేక, సరైన వేతనాలు అందక అసౌకర్యాలతో అవస్థపడుతున్నారన్నారు. అప్పులు చేసి గల్ఫ్‌కు వెళ్లిన వారు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గల్ఫ్‌నుంచి తిరిగివచ్చిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందిపడుతున్నారన్నారు. గల్ఫ్‌మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలని, తిరిగొచ్చిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు.



గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోటపాటి నర్సింహనాయుడు

మూడో నేత్రం.. నేను సైతం

సీసీ కెమెరాల ఏర్పాటుకి ప్రత్యేక కార్యక్రమం

పదింతలు పెంచటమే లక్ష్యం

లాంఛనంగా ప్రారంభించనున్న డీజీపీ

- న్యూస్‌టుడే - ఇందూరు సిటీ

నిఘా పెంచటమే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నేను సైతం' పేరిట అంతటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించనుంది. నేరాలు తగ్గించటంతో పాటు కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషించనున్నాయి. దీంతో రాష్ట్ర డీజీపీ మహేందర్ రెడ్డి వీటి ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కమిషనరేట్ లోను ప్రస్తుతం ఉన్న వేయి కెమెరాలను వచ్చే రెండు నెలల్లో 20 వేలకు పెంచాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. డీజీపీ మహేందర్‌రెడ్డి పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించనున్నారు.



ఏ నేర సంఘటన జరిగినా కేసు దర్యాప్తులో ఆధారాలు అత్యంత కీలకం. ఇందుకోసం ఎవరైనా స్వతహాగా వీడియో తీయటం గాని లేక సీసీ కెమెరాల్లో దృశ్యాలు రికార్డు అవ్వటం గాని జరిగితీరాలి. అయితే చాలా కేసుల్లో ఎలాంటి ఆధారాలు లేక ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉంటున్నాయి. నిజామాబాద్ కమిషనరేట్‌లో సుమారు 12 శాతం కేసుల్లో ఎలాంటి ఆధారాలు లేక ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. దీంతో నేరస్తులు, దొంగలు సులువుగా తప్పించుకుంటున్నారు. గతంలో జరిగిన గొలుసు దొంగతనం ఘటనలు పరిశీలిస్తే.. కేవలం సీసీ కెమెరాలు లేకపోవటం వల్ల ఎవరు చోరీకి పాల్పడ్డారనే వివరాలు తెలియరాలేదు. చిన్న పాటి ఆధారాలు దొరికినా నిందితుల కోసం దర్యాప్తు ముందుకి సాగి ఉండేది. ఇటీవలి కాలంలో పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. కీలక కేసులను పోలీసులు సులువుగా దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం కూడా చేస్తున్నారు.

సబ్ డివిజన్ల వారీగా సీసీ కెమెరాలు

సబ్ డివిజన్	కమ్యూనిటీ	పోలీసుశాఖ	మొత్తం
నిజామాబాద్	414	161	575
ఆర్మూర్	269	24	293
బోధన్	90	50	140
- మొత్తం	773	235	1008

ప్రస్తుతం ఇలా..

☛ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కెమెరాలు 1008. ఇందులో ప్రభుత్వపరంగా ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మిగిలిన చోట్ల ఎక్కడా ప్రభుత్వపరంగా నిఘా వ్యవస్థ లేదు. కేవలం కొన్ని కాలనీలు, అపార్ట్‌మెంట్ల వాసులు మాత్రమే స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు.



☛ మిగిలిన ప్రాంతాల్లో నామమాత్రంగానే ఉన్నాయి. ప్రైవేటు వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉన్నా ఎవరికి వారు తమ పరిధి మేరకు ఏర్పాటు చేసుకున్నారు. వ్యాపారసంస్థల ముందుభాగంలో నిఘాపై పెద్దగా ఎవరికి దృష్టి లేదు.

'నేను సైతం'తో ముందుకు

ప్రతి ఒక్కరితో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించే ఉద్దేశంతో పోలీసు శాఖ 'నేను సైతం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంట్లో భాగంగా వ్యాపార, వాణిజ్య సంస్థల వారు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంచారు. ఇళ్లల్లోను విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించనున్నారు. విడతల వారీగా నిజామాబాద్ నగరంతో పాటు పట్టణాలు, గ్రామాల్లో పోలీసులు అవగాహన కల్పిస్తారు. ప్రతి మండల కేంద్రంలోనూ సీసీ కెమెరాల ఏర్పాటుకి చర్యలు తీసుకోనున్నారు. దీనికి సంబంధించి కమిషనరేట్ అధికారులు ఠాణాల వారీగా లక్ష్యాన్ని సేకరిస్తున్నారు. 'నేను సైతం' కార్యక్రమం విజయవంతం అయితే కమిషనరేట్‌లో పూర్తి నిఘా ఏర్పడనుంది.



ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏసియన్)

స్క్రీన్1: ఒక్క క్షణం : 10.40, ఎంసిఎ 1.30, 4.20, 7.15, 10.10 (రాత్రి)

స్క్రీన్2: టైగర్ జిందాహై(హిందీ) 10.30, 1.30, 7.30 ఒక్క క్షణం 4.30, 10.30 (రాత్రి)

స్క్రీన్3: 2 కంట్రీస్ 10.45, 4.30 హలో 1.50, 7.40, 10.20 (రాత్రి)

నటరాజ్ (ఏసియన్ ముక్తా) - హలో
11:00, 2:00 6:00, 9:00 (రాత్రి)

విజయ్ - ఎంసీఏ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

లలితామహల్ - జవాన్
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

అశోక్ - 2 కంట్రీస్
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

దేవి - సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

శ్రీదేవి - టైగర్ జిందాహై (హిందీ
11:15, 2:15 6:15, 9:15 (రాత్రి)

న్యూస్‌టుడే, నిజామాబాద్ సాంస్కృతికం

విద్యుదాఘాతంతో గోదాం దగ్ధం

కాలిబూడిదైన రూ. 9 లక్షల సామగ్రి

మామిడిపల్లి(ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో మంగళవారం తెల్లవారుజామున ఫుడ్ ప్రొడక్ట్స్ కంపెనీకి చెందిన గోదాంలో అగ్ని ప్రమాదానికి గురైంది. విద్యుదాఘాతంతో మంటలు చెలరేగడంతో గోదాంలో నిల్వ చేసిన రూ.9 లక్షల ఫుడ్ ప్రొడక్ట్స్‌కు సంబంధించిన గోధుమ పిండి, బిస్కెట్ ప్యాకెట్లు, వివిధ తిను బండారాల ప్యాకెట్లు కాలిపోయాయి. సంఘటన స్థలానికి వచ్చి మంటలు ఆర్పిన ఆర్మూర్ అగ్నిమాపకశాఖ అధికారి శ్రీశైలం, బాధితుడు రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ... మామిడిపల్లి గ్రామ శివారులోని ఓం ఎంటర్‌ప్రైజెస్ డిస్ట్రిబ్యూటరీ గోదాంలో మంగళవారం ఉదయం పొగలు రావడం చూసిన స్థానికులు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చే సరికి గోదాంలో నిలువ చేసిన సామగ్రి పూర్తిగా కాలిపోయాయి. మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.



గోదాంలో మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

చెరువులో పడి వృద్ధుడి మృతి

నందిపేట్, న్యూస్‌టుడే: నందిపేట్ గ్రామానికి చెందిన వృద్ధుడు కోనేరు గంగారాం(68) చెరువులో పడి మృతి చెందాడు. మంగళవారం ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గంగారాం డిసెంబరు 30న రాత్రి భోజనం చేసి ఇంట్లో పడుకున్నాడు. మరుసటి రోజు ఉదయం చూడగా కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో ఆరాతీయగా ఆచూకీ లభించలేదు. మంగళవారం నందిపేట్‌లోని రఘుపతి చెరువులో శవమై కనిపించారు. గంగారాం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



విచారణ చేస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్

5న ధర్నాకు తరలిరావాలి



నిరసన తెలుపుతున్న దళిత నాయకులు

నాందేడ్, న్యూస్‌టుడే: కేంద్రం ఓబీసీ రిజర్వేషన్ల విభజన చేయాలని కోరుతూ ఈ నెల 5న ముంబయిలో నిర్వహించే ధర్నాలో అందరు పాల్గొనాలని రాష్ట్ర బంజారా కృతి సమితి అధ్యక్షుడు ప్రకాష్ రాథోడ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. దేశంలో 18 బంజారా జాతికి చెందిన తెగలు ఉన్నాయని, కానీ వారందరికి రిజర్వేషన్లు లభించడం లేదన్నారు. ఓబీసీ రిజర్వేషన్ కేంద్రం ప్రకటించినప్పటికీ లబ్ధి చేకూరడం లేదని, కేంద్రం రోహిణిఆయోగ్‌ను నియమించిందన్నారు. వసంత్‌రావు తండా సుదార్ జిల్లా సమితిని రద్దు చేయాలని, 300 మంది ఉన్న తండాలను పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు ఎమ్మెల్సీల బృందం పర్యటన

నాందేడ్: మహారాష్ట్ర విధాన సభ సభ్యులు ఈ నెల 3, 4 తేదీల్లో జిల్లా పర్యటనకు రానున్నట్లు అధికారులు తెలిపారు. వివిధ విభాగాలకు చెందిన పనులను పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత విభాగం ప్రముఖలతో చర్చలు, అనంతరం జిల్లాలో నగరాభివృద్ధి అన్ని విభాగాలు, కార్పొరేషన్, మున్సిపాలిటీ, రోడ్లు భవనాల శాఖ, వినియోగదారుల రక్షణ, రెవెన్యూ, అటవీ శాఖ, నీటి పారుదల, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం తదితర పనులను పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు.

ఆన్‌లైన్‌లో టైప్ రైటింగ్ పరీక్షలు

నాందేడ్: మహారాష్ట్ర పరీక్ష పరిషత్ పుణె ఆధ్వర్యంలో బుధవారం నుంచి 18వ తేదీ వరకు ఆన్‌లైన్ టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం అధికారులు ప్రకటనలో తెలిపారు. ఇందులో నాందేడ్ జిల్లా నుంచి 4097 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. టైప్ రైటింగ్‌పై పరీక్షలు రాసే విధానానికి స్వస్తి చెప్పిన మహారాష్ట్ర పరీక్షల విభాగం మరాఠీ, హిందీ, ఆంగ్ల భాషలో నిర్వహిస్తోందని తెలిపారు. నాందేడ్ జిల్లాలో ఏడు కేంద్రాల్లో పరీక్షలకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

కలెక్టరేట్ ఎదుట దళిత నాయకుల నిరసన

నాందేడ్, న్యూస్‌టుడే: బీమా కోరేగాంలో అంబేడ్కర్ విగ్రహం సమీపంలో జరిగిన రాళ్ల దాడులకు నిరసనగా మంగళవారం దళిత నాయకులు కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. దాడులు చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అరుణ్ డోంగ్‌రేను కలిసి వినతి పత్రం అందజేశారు. వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాపూలే విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

దమ్మ పరిషత్ ప్రారంభం

నాందేడ్, న్యూస్‌టుడే: 31వ అఖిల భారత బౌద్ధ దమ్మ పరిషత్ కార్యక్రమాలు దాబడ్‌లోని బౌద్ధ విహార్‌లో వారం రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మంగళవారం నగర మంతటా నిర్వహించిన దమ్మ ర్యాలీని అంబేడ్కర్ విగ్రహం వద్ద మేయర్ శీలా కిశోర్ బావ్‌రే, దమ్మ పరిషత్ అధ్యక్షుడు గైక్వాడ్ సరోదే తదితరులు ప్రారంభించారు. ర్యాలీ అంబేడ్కర్ విగ్రహం, వజీరాబాద్, కళామందిర్, శివాజీనగర్, శ్రీనగర్, మీదుగా ఐటిఐలోని మహాత్మాపూలే విగ్రహం వరకు కొనసాగింది.



దమ్మ ర్యాలీలో మేయర్ శీలా బావ్‌రే



తెలుగు బడికి అక్షర రూపం

- అబుదాబిలో దశాబ్ద కాలంగా తెలుగు బడి నిర్వహణ
- జిల్లా వాసులు చెరుకు పృథ్వీరాజ్, రోజారమణి దంపతుల అంకితభావం

న్యూస్‌టుడే, ఆర్మూర్

మన తెలుగువారు ఎంతో మంది ఉపాధి, ఉద్యోగాల కోసం గల్ఫ్‌బాట పట్టి అబుదాబిలో స్థిరపడ్డారు. అనేక దశాబ్దాలుగా అక్కడే ఉంటున్నారు. వారి పిల్లలు ఆంగ్ల పాఠశాలల్లో చదువుకుంటూ ఆంగ్లంలోనే మాట్లాడుతున్నారు. తమ మాతృభాష, తేనెలొలికే తీయనైన తెలుగు భాషను మరచిపోతున్నారు. ఆ దేశంలో భారతీయ పాఠశాలలు ఉన్నా అందులో ఆంగ్లం, హిందీ భాషలు మాత్రమే బోధిస్తున్నారు. అమ్మలాంటి తెలుగు భాష అందుబాటులో లేక భావితరం పౌరులు మాతృభాషకు దూరమయ్యే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో కొంతమంది తెలుగు బడిని స్థాపించారు. దశాబ్దకాలంగా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. పిల్లలకు తెలుగు రాయడం, చదవడం నేర్పిస్తున్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను వివరిస్తున్నారు. మాతృభాషకు వారిని చేరువ చేస్తున్నారు.

అబుదాబిలో తెలుగు భాషను భావితరం పౌరులకు అందించడానికి అక్కడ స్థిరపడిన జిల్లా వాసి చెరుకు పృథ్వీరాజ్, ఆయన సతీమణి రోజారమణి దంపతులు అంకితభావంతో కృషి చేస్తున్నారు. అబుదాబిలో ఉన్న తెలుగు వారిని ఏకం చేయాలనే భావనతో పృథ్వీరాజ్ 14 సంవత్సరాల కిందట తెలుగు కళాస్రవంతి అనే సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఏటా తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి తెలుగు ప్రముఖులను ఆహ్వానించి సన్మానిస్తుంటారు. ప్రదర్శనలతో అలరిస్తుంటారు. అంతా కలిసి తెలుగు పండుగలను ఆనందంగా జరుపుకుంటూ, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ ఐక్యతను చాటుతున్నారు. ఈ క్రమంలోనే తమ పిల్లలకు తెలుగు భాషలోని కమ్మదనాన్ని పంచడానికి, విలక్షణమైన తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి పదేళ్ల కిందట తెలుగు బడిని ఏర్పాటు చేశారు. అబుదాబిలో భారతీయ పాఠశాలలు ఉన్నాయి. అందులో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన సాగుతుంది. ఎవరైనా ద్వితీయ భాషగా హిందీని ఎంచుకుంటే హిందీ బోధిస్తారు. తెలుగు బోధన ఉండదు. అబుదాబిలో ఉన్న తెలుగు కుటుంబాల పిల్లలు చాలా మంది తెలుగు పాఠశాలలు అందుబాటులో లేక తెలుగులో రాయడం, చదవడం సంగతి అటుంచితే తెలుగులో మాట్లాడడం కూడా మరచిపోయే పరిస్థితి నెలకొనగా, పిల్లలకు తెలుగు భాషను చేరువ చేయడానికి తెలుగు బడిని ఏర్పాటు చేశారు.



తెలుగు బడి నిర్వాహకులు

ఒకటిగా మొదలై నాలుగై...

అబుదాబిలో పదేళ్ల కిందట తెలుగు బడి ఒక్కటే ఉండేది. మొదట పృథ్వీరాజ్ సతీమణి రోజారమణి తమ ఇంట్లోనే ఈ బడిని నిర్వహించారు. వారానికి ఒకరోజు (శనివారం) ప్రత్యేకంగా తెలుగు బడిలో తెలుగు భాష చదవడం, రాయడం, మాట్లాడడం నేర్పిస్తున్నారు. పిల్లలు ఎంతో ఆసక్తిగా ఈ బడికి వచ్చి నేర్చుకుంటున్నారు. పిల్లల సంఖ్య పెరగడంతో ప్రస్తుతం అబుదాబిలో నాలుగు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఆదిభట్ల కామేశ్వరశర్మ ప్రధానాచార్యులుగా ఉండగా, యామిని, భార్గవి, విజయ, అర్చన ఉపాధ్యాయులు. రోజారమణి సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. తెలుగు చదవడం, రాయడంతో పాటు పద్యాలు, శతకాలు, తెలుగు భాష విశిష్టత, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు తెలియజేస్తున్నారు. తెలుగు సంస్కృతిని చాటే పలు అంశాలలో శిక్షణనిస్తున్నారు. ఏటా పెద్ద ఎత్తున సరస్వతి పూజ నిర్వహిస్తారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరిస్తుంటారు.

ప్రత్యేక పాఠ్యాంశాలతో...

తెలుగు బడిలో విద్యార్థులకు బోధించడానికి ప్రత్యేక సిలబస్‌ను రూపొందిస్తారు. తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి సిలబస్ తీసుకొని తెలుగు బడిలో బోధించే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. విద్యార్థులకు వార్షిక పరీక్షలు కూడా నిర్వహిస్తారు. వారు తెలుగులో స్పష్టంగా మాట్లాడేలా, రాసేలా, చదివేలా తీర్చిదిద్దుతారు. ప్రస్తుతం అబుదాబిలో ఉన్న తెలుగువారి పిల్లలు చక్కగా తమ మాతృభాషలో మాట్లాడుతున్నారు. చదువుతున్నారు. రాయగలుగుతున్నారు. తెలుగు బడికి ఆదరణ పెరుగుతుండడంతో అబుదాబిలోనే నాలుగు కేంద్రాలు నిర్వహిస్తున్నారు. ముందు దుబాయితో పాటు ఇతర దేశాలకు విస్తరింపజేసే యోచనలో ఉన్నారు.

మాతృభాషపై మక్కువతోనే

చెరుకు పృథ్వీరాజ్, తెలుగు కళాస్రవంతి వ్యవస్థాపక అధ్యక్షుడు



'మొట్టమొదట అబుదాబిలో ఉన్న తెలుగు వారిని ఏకం చేయడానికి తెలుగు కళా స్రవంతిని ఏర్పాటు చేశాం. దీని ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఐక్యతను తెచ్చాం. అబుదాబిలో తెలుగు పాఠశాలలు లేవు. మాతృభాషపై మక్కువతో తెలుగు కుటుంబాల పిల్లలకు భాషపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తెలుగు బడిని ఏర్పాటుచేశాం. పిల్లలు ఆసక్తిగా చూపడంతో మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేశాం. దుబాయ్‌లోనూ ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది.'

ఆసక్తిగా నేర్చుకుంటున్నారు

రోజారమణి, తెలుగు బడి సమన్వయకర్త



'పిల్లలకు తెలుగు భాషను నేర్పించడానికి ప్రప్రథమంగా మా ఇంట్లోనే తెలుగు బడి ఏర్పాటుచేశాం. చక్కని స్పందన వచ్చింది. పిల్లలు ఎంతో ఆసక్తిగా తెలుగు నేర్చుకుంటున్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో కేంద్రాలను పెంచాం. ప్రస్తుతం పిల్లలు చక్కగా రాస్తున్నారు. చదువుతున్నారు. మాట్లాడుతున్నారు. తెలుగు భాష బోధనకు ప్రత్యేక సిలబస్ రూపొందించాం. తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి ప్రత్యేకంగా తెలుగు సిలబస్ తీసుకునే విషయమై చర్చిస్తున్నాం.'

కళా చిత్రం





ప్రపంచంలోని 15 దేశాల జాతీయ పతాకాలను చింతగింజలపై ఆవిష్కరించారు ఆ యువకుడు. గంటపాటు శ్రమించి చక్కని ఆకృతులను తీర్చిదిద్దారు. ఆయనే కామారెడ్డికి చెందిన సూక్ష్మ కళాకారుడు ప్రదీప్. ప్రతి పండగకు భక్తిభావం చాటేలా ఆయా ఆకృతులకు ప్రాణం పోస్తారు. ఇటీవల చింత గింజలపై దేశభక్తిని చాటే చిత్రాలను గీశారు. ఆయన రూపొందించిన సూక్ష్మ కళాకృతులకు ఇండియా రికార్డ్స్‌లో చోటు దక్కడం గమనార్హం.

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

పసుపు కాసుల వర్షం కురిపించే పంట. కాలం కలిసి వస్తే రైతును లాభాల బాటలో నడిపిస్తుంది. ఆకాశానికి ఎత్తేస్తుంది. అయితే పసుపు సాగుకు గొర్రెల ఎరువు అవశ్యం. దిగుబడులకు గొర్రె ఎరువే ఆధారం. స్థానికంగా లేని గొర్రె ఎరువుకు డిమాండ్ ఎక్కువ. రైతులు పోటీ పడి కొనుగోలు చేయడంతో బంగారమైంది. ఆర్మూర్ ప్రాంతంలో గొర్రెల ఎరువు వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. ఏటా రూ. 120 కోట్ల వ్యాపారానికి కేంద్ర బిందువైంది. ఇందూర్ జిల్లాలో ఆర్మూర్ డివిజన్‌కు ప్రత్యేకంగా నిలిచిన పసుపు సాగు- గొర్రెల ఎరువుపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.



గొర్రె ఎరువు బంగారం

- పసుపు సాగుకు అవశ్యం
- ఏటా రూ 120 కోట్ల వ్యాపారం
- ఆర్మూర్‌కు ప్రత్యేకం

కమ్మర్‌పల్లి, న్యూస్‌టుడే

ఇందూరు జిల్లాలో సారవంతమైన నేలల్లో పచ్చ బంగారాన్ని పండించి దేశంలోనే ఆదర్శంగా నిలిచిన ఘనత ఆర్మూర్ ప్రాంత రైతులది. గతంలో పసుపు అమ్మి బంగారం కొని తెచ్చిన ఘన కీర్తిని చాటారు. అందుకే పసుపు సాగుకు స్థానిక రైతులు ఎంతైనా ఖర్చు చేస్తారు గానీ సాగు చేయడం మరువరు. ప్రధానంగా పంటకు భూసారాన్ని అందించి దిగుబడి పెంచే గొర్రె ఎరువు అంటే రైతుకు ప్రాణం. మార్కెట్‌లో ఎంత డిమాండ్ ఉన్నా..ధర బంగారాన్ని తలపించినా రైతు కొనడం మానడు. ఏటా లక్షల రూపాయలు ఖర్చు చేసి గొర్రె ఎరువును కొనడానికే రైతు ఆసక్తి చూపిస్తున్నాడు..ఈ రకమైన రైతుల సంఖ్య వేలల్లో ఉండడంతో గొర్రెల ఎరువు అమ్మకానికి ఆర్మూర్ డివిజన్ వ్యాపార కేంద్రంగా మారింది. ఏటా నవంబరులో వ్యాపారం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది ప్రారంభంలో లారీ ధర రూ 16 వేలు పలికింది. రైతుల్లో డిమాండ్ ఎక్కువగా ఉండడంతో వ్యాపారులు నెల రోజుల్లోనే లారీ ధరను రూ 20 వేలకు పెంచి విక్రయిస్తున్నారు. పసుపునకు ధర పెరిగితే గొర్రె ఎరువుకు డిమాండ్ ఎక్కువై ధర పెరుగుతోంది.



ఎరువును లారీలో నుంచి తోడేస్తున్న కూలీలు

సేంద్రియమే...

ఆర్మూర్ డివిజన్‌లో పసుపు సాగుకు ఉపయోగించినంత సేంద్రియ ఎరువును మరే పంటకు రైతులు వినియోగించరు. రసాయన ఎరువులు, పురుగు మందులు వాడినా సేంద్రియ ఎరువు వాడకం తప్పనిసరి. సేంద్రియ ఎరువుగా గొర్రెల ఎరువునే వాడతారు. జిల్లాలో 33 వేల ఎకరాల్లో పసుపును రైతులు సాగు చేస్తారు. ఇందులో 10 శాతం అంటే సుమారు 3 వేల ఎకరాలకు రైతులు స్థానికంగా తమ పెంపుడు పశువుల పేడను వినియోగిస్తారు. మిగిలిన 90 శాతం అంటే 30 వేల ఎకరాలకు రైతులు కచ్చితంగా గొర్రెల ఎరువునే వాడతారు. ఎకరానికి 2 లారీల చొప్పున 33 వేల ఎకరాలకు 66 వేల లారీల ఎరువును ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఒక లారీ ధర రూ 20 వేలు పలుకుతోంది. ఈ లెక్కన 60 వేల లారీలకు రూ. 120 కోట్లు గొర్రె ఎరువుకు వెచ్చిస్తున్నారు. నవంబరు నుంచి జనవరి వరకు వ్యాపారం జోరందుకుంటుంది. ఫిబ్రవరి నెలతో నెమ్మదించినా మే నెల వరకు వ్యాపారం కొనసాగుతుంది. చివర్లో ధర రూ 25 వేలకు పైబడినా ఆశ్చర్యం లేదు. కాలక్రమేణా వ్యాపారం కోట్లకు విస్తరించడం కొత్త వారిని ఆలోచింపజేస్తోంది.

ఐదు లారీల ఎరువు కొన్నాను

సుంకెట రాజమల్లు, రైతు, కమ్మర్‌పల్లి



పసుపు సాగుకు గొర్రెల ఎరువు చాలా ఉపయోగకరం. పశువుల పేడ కంటే ఈ ఎరువు ఎక్కువ భూమికి సరిపోతుంది. ఈ ఎరువు వాడకపోతే పసుపు సాగు చేసినా దిగుబడి రాదు. అందుకే రైతులు ఖర్చుకు భయపడకుండా కొనుగోలు చేస్తారు. వచ్చే ఖరీఫ్‌లో మూడు ఎకరాల పసుపు సాగు కోసం ఐదు లారీల ఎరువును కొనుగోలు చేశాను. లారీకి రూ 20 వేల చొప్పున రూ.లక్ష వెచ్చించాను.



ఉప్లూర్‌లో గొర్రెల ఎరువును కొని వ్యవసాయక్షేత్రంలో నిల్వ చేసిన దృశ్యం

హైదరాబాద్ చుట్టు పక్కల నుంచి ...

హైదరాబాద్ చుట్టు పక్కల, మెదక్, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో గొర్రెల పెంపకం పెద్ద ఎత్తున సాగుతోంది. ఇక్కడ వ్యవసాయానికి సేంద్రియ ఎరువుగా గొర్రెల ఎరువు వినియోగం చాలా తక్కువ. ఆర్మూర్ ప్రాంతంలో డిమాండ్ ఎక్కువగా ఉండడంతో కొంత మంది వ్యాపారులుగా మారారు. గొర్రెల పెంపకందార్ల నుంచి ఎరువును కొనుగోలు చేసి లారీల్లో నింపి ,ఆర్మూర్ ప్రాంతానికి తరలిస్తున్నారు. రోజుకు వేల లారీల్లో గొర్రెల ఎరువు ఆర్మూర్ ప్రాంతానికి తరలి వస్తోంది. వ్యాపారులు స్థానికంగా ఉండే కమీషన్‌దారుల ద్వారా రైతులకు విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి ప్రత్యేకంగా వచ్చిన కూలీలు లారీల్లో నింపిన ఎరువును రైతుల వ్యవసాయక్షేత్రాల్లో దిగుమతి చేస్తున్నారు. దీంతో మహారాష్ట్ర కూలీలకు ఏడు నెలలు ఉపాధి దొరుకుతోంది.

రోజుకు రూ వెయ్యి సంపాదన

మహారాష్ట్ర కూలీలు



మేమంతా మహారాష్ట్ర నుంచి ఇక్కడికి ఉపాధి కోసం వలస వచ్చాం. లారీలో నుంచి గొర్రె ఎరువు తోడేసే పనులు చేస్తున్నాం. ఒక లారీని ఇద్దరం కలిసి తోడేస్తాం. ఒక్కొక్కరికి రోజుకు వెయ్యి రూపాయల కూలీ లభిస్తోంది. నవంబరు నుంచి జనవరి వరకు పని ఎక్కువగా దొరుకుతుంది. మే వరకు ఉపాధికి అవకాశం ఉంది.



కుస్తీ పట్టు

కుస్తీ పోటీల్లో రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారులు

గాంధారి, న్యూస్‌టుడే

తండాలు, మారుమూల గ్రామాల్లో ప్రభుత్వపరమైన అభివృద్ధి లేకపోవడంతో నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉంటున్నాయి. అయితే తమ గ్రామాల వెనుకబాటుతనాన్ని పట్టించుకోకుండా క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీల్లో రాణిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు మండలంలోని మారుమూల తండాలకు చెందిన క్రీడాకారులు. ప్రభుత్వ కళాశాలలో చదువుతూ ఆటల్లో రాణిస్తున్న క్రీడాకారులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.....

అందరూ తండా వారే..

పేట్‌సంగెం పంచాయతీ పరిధిలోని ధన్‌సింగ్ తండా, గుడివెనుకతండా, పోతంగల్ పంచాయతీ పరిధిలోని కర్ణంగడ్డ తండాలకు చెందిన పలువురు క్రీడాకారులు రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో రాణిస్తున్నారు. పాఠశాలలో నేర్చుకున్న క్రీడను కళాశాల స్థాయిలో కూడా కొనసాగిస్తూ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే క్రీడాకారుల్లో ఎక్కువ మంది మారుమూల తండాలకు చెందిన వారే కావడం గమనార్హం.



క్రీడాకారులతో ప్రిన్సిపల్

సౌకర్యాలు లేకున్నా.....

గ్రామాల్లో క్రీడలకు ఎటువంటి సౌకర్యం లేకున్నా వారు కుస్తీపై తమకున్న ఆసక్తితో నిత్యం శిక్షణ తీసుకుంటూ పోటీల్లో పాల్గొంటున్నారు. కుస్తీ పోటీలకు ముఖ్యంగా మ్యాట్‌లు అవసరమున్నా అవి లేకపోవడంతో ఇసుక నేలల్లో నిత్యం శిక్షణ తీసుకొంటూ ప్రతిభకు మెరుగు పెడుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో

ఇటీవల అండర్ 19 విభాగంలో కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ కుస్తీ పోటీల్లో కళాశాలకు చెందిన పలువురు క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కళాశాలకు చెందిన సంజీవులు బంగారం పతకం సాధించగా, సుమంత్, భాస్కర్, నరేష్, సుభాష్‌లు వెండి పతకాలు సాధించి ప్రతిభ చాటారు.

జాతీయ స్థాయికి..

కళాశాలకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. సంజీవులు జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికవగా, మరో క్రీడాకారుడు సుభాష్ సైతం సంప్రదాయ క్రీడా పోటీల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయిన అతికొద్దిమంది క్రీడాకారుల్లో వీరుండటం చెప్పుకోదగ్గ విషయం.

ప్రథమస్థానంలో నిలిచా

.సంజీవులు, క్రీడాకారుడు



కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాను. రాష్ట్రస్థాయిలో రాణించినందుకు జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు సైతం ఎంపిక చేశారు. గతంలో రెండు సార్లు జాతీయ స్థాయిలో, పలుమార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నాను

రెండుసార్లు ....

....సుభాష్, క్రీడాకారుడు



గతంలో రెండు పర్యాయాలు జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికై పోటీల్లో పాల్గొన్నాను. రాష్ట్రస్థాయిలో అనేక సార్లు పాల్గొని పతకాలు సాధించాను. సంప్రదాయ క్రీడా పోటీల్లో జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికయ్యాను. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే లక్ష్యంగా శిక్షణ కొనసాగిస్తాను. కుస్తీ పోటీల్లో రాణించడం ఆనందంగా ఉంది.

సౌకర్యాలు కల్పించాలి....

...సుమంత్, క్రీడాకారుడు



కళాశాలలో క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రస్తుతం ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో నిత్యం ఇసుకలో సాధన చేస్తున్నాం. రెండు సార్లు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొన్నాను. ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేసి, సహకారం అందిస్తే మరింత మంది క్రీడాకారులు రాణించే అవకాశం ఉంది.

తొలిసారి ....

..భాస్కర్



కళాశాల స్థాయిలో తొలి సారి రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచాను. కరీంనగర్ జిల్లాలో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో 46కిలోల విభాగంలో వెండి పతకం సాధించాను. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేందుకు కృషి చేస్తాను.

ప్రగతిపల్లె

మాక్లూర్, న్యూస్‌టుడే

పూర్తిగా ప్రభుత్వంపైనే ఆధారపడితే ముందుగా నష్టపోయేది తామేనని ఆ గ్రామస్థులు భావించారు. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఆశగా ఎదురు చూడలేదు. తెలిసిందల్లా కేవలం నిరంతరం శ్రమించడమే. పరాయి దేశంలోనూ నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్న రాంచంద్రాపల్లి వాసులు ఎందరికో మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆ ఊర్లో ఇంటికొకరు గల్ఫ్‌లోనే ఉండటం గమనార్హం.



రాంచంద్రాపల్లి ముఖచిత్రం

42 ఏళ్ల క్రితమే గల్ఫ్ బాట...

1975వ సంవత్సరంలో రాంచంద్రాపల్లిలో భయంకరమైన కరవు పరిస్థితులు నెలకొన్నాయి. పని లేక పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో ఏం చేయాలో తెలియక గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. తమ కుటుంబ సభ్యులకు ఎలాగైనా సరే కడుపు నిండా తిండి పెట్టాలని కొందరు యువకులు నిర్ణయానికొచ్చారు. వెంటనే ధైర్యంగా గల్ఫ్ బాట పట్టారు. ఇక అప్పటి నుంచి దుబాయ్, సౌదీ, కతర్, బ్రెహెయిన్, మస్కట్, కువైట్ దేశాలకు వెళ్తున్నారు. అక్కడ రేయింబవళ్లు కష్టపడుతూ డబ్బులు సంపాదిస్తున్నారు. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒక్కరు లేదా ఇద్దరు విదేశాల్లోనే ఉంటున్నారు. 600 మందికి పైగా అక్కడ వివిధ సంస్థల్లో పని చేస్తున్నారు.

రాంచంద్రాపల్లి గ్రామ వివరాలు	
జనాభా:	2512
కుటుంబాలు:	600
విదేశాల్లో ఉన్నవారు	600 కంటే ఎక్కువ

200 మంది పాతికేళ్లకు పైగా...

సుమారు 200 మంది గ్రామస్థులు పాతికేళ్లకు పైగా దేశం కాని దేశంలోనే గడిపారు. ఎక్కడో ఒకచోట విధులు నిర్వహిస్తూ తమ కుటుంబాలను బాగు చేసుకున్నారు. ఇక 10 నుంచి 15 సంవత్సరాలు గల్ఫ్‌లో ఉన్న వారి సంఖ్య లెక్కనే లేదు. మొత్తం మీద 20 ఏళ్లు దాటిన యువకుల నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన వారెందరో వేరే దేశంలో ఉంటూ నిరంతరం చమటోడ్చుతున్నారు. ఆర్థికంగా ఎంతో బలపడుతున్నారు. నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లడం ఎంత తేలికో... అదే రీతిలో రాంచంద్రాపల్లి వాసులు విదేశాల నుంచి తమ సొంతూరుకొస్తూ కొన్ని రోజుల్లోనే సంతోషంగా తిరిగి వెళ్తున్నారు.



పచ్చని పంట పొలాలు

20 ఎకరాల భూమి కొనుగోలు చేశా

కట్కం గంగారెడ్డి




28 సంవత్సరాల పాటు బ్రెహెయిన్‌లో పని చేశా. 20 ఎకరాల పొలం కొన్న. దాని విలువ సుమారు రూ.2కోట్లుంటుంది. రూ.60లక్షల వ్యయంతో కొత్త ఇంటిని నిర్మిస్తున్న. ఇది వరకే రూ.20లక్షల ఖర్చుతో గెస్ట్‌హౌజ్ కట్టిన. రూ.80వేల సొంత డబ్బులతో పాఠశాల ఆవరణలో సరస్వతీమాత విగ్రహాన్ని ఏర్పాటు చేశా. ఇప్పుడు హాయిగా ఇంటి వద్ద వ్యవసాయం చేసుకుంటున్నా.

సమయం వృథా చేయొద్దు

సక్కి చరణ్‌తేజ్, బీటెక్



2013వ సంవత్సరంలో బీటెక్ (సివిల్) పూర్తి చేశా. 2015లో దుబాయ్ వెళ్లా. అక్కడ లైంగ్రో కంపెనీలో పనిచేసి ఇటీవల సొంతూరుకు తిరిగొచ్చా. త్వరలోనే మళ్లీ గల్ఫ్ వెళ్తా. సర్కారు ఉద్యోగం రాలేదని యువత నిరాశకు లోనుకావొద్దు. అనవసరంగా సమయం వృథా చేయొద్దు. ఎక్కడైనా సరే ఏదో ఒక పని చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండాలి.



ఎకరం భూమిలో ఏ పంటను సాగు చేసిన సగటున రూ. 10వేల నుంచి రూ. 13వేలు మిగులుతాయి. రైతు కుటుంబంలో పనిచేసేవారిలో రైతు, అతని భార్య, కొడుకు, కోడలు. అంటే సుమారుగా నలుగురు వ్యక్తులు పని చేస్తుంటారు. ఖరీఫ్‌లో వేసే సోయా, పెసర, మినుము, వరి పంటలకు సగటున 90 రోజుల నుంచి 110 రోజుల్లో దిగుబడులు వస్తాయి. సుమారు 100 రోజులు రైతు కుటుంబం సాగు పనులు చేస్తే ఆ కుటుంబానికి మిగిలేది సగటున రూ. 12వేలు. 100 రోజుల పాటు నలుగురు వ్యక్తులు పనిచేస్తే ఒక్కొక్కరికి రోజు కూలి రూ. 30 వస్తోంది. పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం గడుపుతున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఉపాధి హామీ కూలి కన్నా రెండు రెట్లు తక్కువ కూలి పడుతోంది. దీంతో పెళ్లిళ్లు, పండగలు, శుభకార్యాలకు చేసే ఖర్చులతో రైతులు ఏటేటా అప్పుల పాలవుతున్నారు.

రైతు రోజు కూలి రూ.30


కూలీల కొరత వల్ల నేలవాలుతున్న పత్తి

- కూలీకి చెల్లించేది రూ. 300
- దిగుబడి వచ్చినా పెట్టుబడి రావడం లేదు
- లాభం చేకూర్చని మద్దతు ధర
- పెరుగుతున్న పంట సాగు వ్యయం

న్యూస్‌టుడే, జుక్కల్

ఉమ్మడి జిల్లాలో అత్యధిక ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నారు. రైతు రెక్కల కష్టం దళారులపాలవుతోంది..ఏ పంట ఉత్పత్తులనైనా రైతు అమ్మే సమయానికి ధర పతనం అవుతోంది..ఆ తర్వాత ధర అమాంతం పెరిగిపోతోంది..కానీ ఆ ధరలు మాత్రం రైతులకు రావడం లేదు..ఏడాదంతా కష్టపడితే వచ్చే ఆదాయంతో రైతు కుటుంబ సభ్యులకు కూలి గిట్టడం లేదు..ఒక రోజుకు రైతుకు కూలి రూ.30 పడితే..రైతు మాత్రం పంట ఉత్పత్తులు సాధించడానికి కూలీకి చెల్లించేది రూ.300-500లకు పైగా ఉంటోంది...!

ఎకరానికి పెట్టుబడి ఖర్చు- ఆదాయం వివరాలు ఇలా

పంట రకం	పెట్టుబడి కనిష్ఠం	పెట్టుబడి గరిష్ఠం	మద్దతు ధర (క్వింటా) కనిష్ఠం	మద్దతు ధర (క్వింటా) గరిష్ఠం	పండిన పంట ఎకరానికి (క్వింటాల్లో)	ఆదాయం కనిష్ఠం	ఆదాయం గరిష్ఠం	మిగులు
సోయా	12600	13500	2600	3050	6-10	20800	24400	9200
పత్తి	28900	31500	4100	4350	7-10	32800	34800	3100
పెసర	13350	14500	4500	5400	4-5	20500	24300	8200
మినుము	12950	13500	4800	5600	4-6	24000	28000	12750

ఓ రైతు పెసర పంటను పండించాడు. క్వింటా మద్దతు ధర రూ. 5400. ఈసారి ఏ గ్రేడు రకం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయడంతో రైతులు వ్యాపారులకు రూ. 4-4500లకే అమ్ముకున్నారు. రైతుకు వచ్చేది కిలోకు రూ. 45లోపే. దీనిని వ్యాపారులు పప్పు చేసి విక్రయించినపుడు. కిలో పెసర పప్పును రూ.80-100 చొప్పున అమ్ముతున్నారు. అంటే క్వింటా పప్పుధర రూ.8-10వేలు. ఆ వ్యత్యాసం తగ్గించే ప్రక్రియను ప్రభుత్వం ఇంతవరకు చేపట్టలేదు. దీంతో రైతులకంటే వ్యాపారులే లాభాలను పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వివిధ పంటలను పండిస్తున్న రైతులతో మాట్లాడి, పంట ఉత్పత్తుల తీరుపై అందిస్తున్న ప్రత్యేక కథనం...!

పంటల సాగుకు అయ్యే పెట్టిన ఖర్చులు (ఎకరానికి)

సాగు కోసం చేసిన పనులు	సోయా	పత్తి	పెసర	మినుము
వేసవిలో దుక్కి (ట్రాక్టరు ప్లో) ఖరీఫ్ ఆరంభంలో	1600	1600	1600	1600
(ట్రాక్టరు కల్టివేటర్)	700	700	700	700
భూమి చదును (అరకతో)	1000	1000	1000	1000
విత్తనాలు (విత్తనం- కూలీ)	1100	1700	950	1050
ఎరువులు	1200	4400	1200	1200
గడ్డి మందు	1000	6600	1000	1000
పురుగుల మందు	2000	5600	2000	2000
పంట చేతికి రాబట్టుకునే ఖర్చు	3500	6800	4400	4500
ధాన్యం ఇంటికి ట్రాక్టరులో తెచ్చుకునేందుకు...	500	500	500	500
మొత్తం	12600	28900	13350	12950


ఖండేబల్లూర్ శివారులో వర్షానికి తడిసిన సోయా కుప్పలను పక్కకు జరుపుతున్న రైతులు (దాచిన చిత్రం)

గత మూడేళ్లుగా ఉభయ జిల్లాల్లో ఖరీఫ్ సాగు (హెక్టార్లలో) ఇలా

జిల్లా పేరు	2015	2016	2017	శాతంలో
నిజామాబాద్	313270	315927	15447	89%
కామారెడ్డి	---	---	141101	96%

ఈ పంటలదే హవా...!

ఖరీఫ్, రబీలో ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి, సోయా, పెసర, మినుము, కంది పంటలను సాగు చేస్తుంటారు. జుక్కల్ నియోజకవర్గం మాత్రం పప్పుదినుసులకు, నూనె గింజలకు పెట్టింది పేరు. పత్తిది పైచేయి. జుక్కల్, బిచ్కుంద, మద్నూర్ మండలాల్లో అత్యధికంగా పత్తి, సోయా, కంది, పెసర, మినుము, జొన్న తదితర పంటలను సాగు చేస్తున్నారు. ఏ పంటను చూసినా ప్రతి ఏటా ఓవైపు ప్రకృతి ప్రతాపం, మరోవైపు మద్దతు ధర లేక రైతులు నష్టాల్లో మునుగుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయమని చెబుతున్నా క్షేత్రస్థాయిలో రైతు పడుతున్న కష్టాలు వర్ణణాతీతంగా మారింది.

వ్యవసాయంలో ఏమి మిగలడం లేదు

- హల్లెవార్ రాజు, రైతు



మాది జుక్కల్ మండలం బస్వాపూర్ గ్రామం. మాకు 12 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఏటా పెట్టుబడి ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. పంట చేతికొచ్చే నాటికి ప్రకృతి ప్రతాపం చూపిస్తోంది. దీంతో ధాన్యం, పత్తి నాసిరకంగా మారుతున్నాయి. మద్దతు ధర తక్కువగా ఉండటం, నాసిరకమైన ఉత్పత్తులను విక్రయించేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. సగటున ఎకరాకు రూ. 10 వేలు కూడా మిగలడం లేదు. శుభకార్యాలకు, ఆస్పత్రుల కోసం పెట్టిన ఖర్చుతో తిరిగి ఖరీఫ్ రాగానే పెట్టుబడి కోసం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

రెండేళ్లలో ఖరీఫ్ పంటల సాగు (హెక్టార్లలో)

పంట రకం	2016 (ఉమ్మడి జిల్లా)	2017 (నిజామాబాద్)	ఖరీఫ్ (కామారెడ్డి)
సోయా	135731	41474	41113
పత్తి	6139	956	19912
పెసర	3985	368	6046
మినుము	4774	454	6088

ప్రకృతి ప్రతాపం చూపింది

- సంగీత, మహిళా రైతు



మాది జుక్కల్ మండలం వజ్రఖండి గ్రామం. మూడెకరాల భూమిలో ఒకటిన్నర ఎకరం పత్తిపంటను సాగు చేశాం. పత్తి ఏరే దశలో అక్టోబర్ మాసంలో ప్రకృతి ప్రతాపం చూపింది. వర్షం కురవడంతో పత్తి నలుపు రంగుగా మారింది. పంట మొదటి నుంచి ఏపుగా పెరిగి ఆశాజనకంగా ఉండటంతో ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందనే భావనతో ఇంటిల్లిపాది పని చేశాం. వర్షం కురవడంతో పత్తి కొమ్మలు విరిగిపోయాయి. కాయలు నేలరాలాయి. మొదటి దఫా ఏరినపుడు కేవలం 6 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చింది. రెండో దఫా ఏరేందుకు వీలు లేకుండా పోయింది. ఇంటిల్లిపాది పనిచేసినా పత్తిపంటకు పెట్టిన పెట్టుబడిని రాబట్టుకోలేకపోయాం

తెవివి దైనందిని ఆవిష్కరణ

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి), న్యూస్‌టుడే: తెలంగాణ విశ్వవిద్యాలయ 2018 ఏడాది దైనందిని(డైరీ)ని మంగళవారం ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ కలిసి ఆవిష్కరించారు. నాణ్యమైన ఆయిల్ ప్రింట్, ఆకర్షణీయంగా వర్సిటీ పరిపాలన ముఖచిత్రంతో దైనందిని రూపొందించిన కమిటీ సభ్యులను ఉపకులపతి అభినందించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే పర్యాటక ప్రదేశాలు, గోల్కొండ కోట, చార్మినార్, ఓరుగల్లు కోట, అమరవీరుల స్థూపం, రాష్ట్ర ప్రాజెక్టులు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, రాష్ట్ర చిహ్నాలు, పండుగలు, పథకాలతో దైనందిని రూపొందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు డా.రాజారాం, నాగరాజు, సంపత్‌కుమార్, లావణ్య, భ్రమరాంబిక, పబ్లికేషన్ సెల్ సమన్వయకర్త సత్యనారాయణ తదితరులు ఉన్నారు.


దైనందినిని ఆవిష్కరిస్తున్న ఉపకులపతి సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ తదితరులు

వర్సిటీలో నూతన ఏడాది వేడుక



తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివిలో మంగళవారం నూతన ఏడాది వేడుక నిర్వహించారు. రిజిస్ట్రార్ శివశంకర్ కేక్ కట్ చేసి ఉద్యోగులకు తినిపించి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. ఉపకులపతి సాంబయ్య మార్గదర్శంలో విశ్వవిద్యాలయ సమగ్రాభివృద్ధికి అంతా పని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణాధికారి యాదగిరితో పాటు బోధన, బోధనేతర ఉద్యోగులు, పొరుగు సేవల సిబ్బంది ఉన్నారు.

18 నుంచి ఇంటిగ్రేటెడ్ పరీక్షలు

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివి పరిధిలోని ఇంటిగ్రేటెడ్ కోర్సులు ఐఎంబీఏ, అప్లైడ్ ఎకనామిక్స్, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగాల మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 18 నుంచి 31 వరకు జరుగుతాయని పరీక్షల నియంత్రణాధికారి యాదగిరి తెలిపారు. పూర్తి వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను చూసుకోవాలని ఆయన సూచించారు.

దిష్టిబొమ్మ దహనం

తెవివి క్యాంపస్(డిచ్‌పల్లి): తెవివిలో మంగళవారం అంబేడ్కర్ విద్యార్థి సంఘం ఆధర్యంలో మతోన్మాద దిష్టిబొమ్మను దహనం చేశారు. శౌర్య దివస్ ర్యాలీలో జరిగిన దాడిని నిరసిస్తూ వర్సిటీ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఎదుట దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఏ కమిటీ నాయకులు వినోద్, ఉదయ్, శేఖర్, భానుప్రసాద్, ఆనంద్, అచ్యుత్ తదితరులు ఉన్నారు.


తెరాస నేతల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెరాస నాయకులు

విద్యుత్తు సరఫరాపై అపోహలు వద్దు

మాక్లూర్, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్తు సరఫరాపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని తెరాస రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్‌రావు సూచించారు. మంగళవారం మాక్లూర్ విద్యుత్తు ఉప కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...24 గంటల కరెంట్ సరఫరా వల్ల భూగర్భ జలాలు అడుగంటుతాయని, రైతులకు తీవ్ర నష్టం చేకూరుతుందని ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. ప్రస్తుతం గృహ అవసరాలకు, వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు కరెంటు సరఫరా జరగడం హర్షించదగ్గవిషయంగా పేర్కొన్నారు. కాళేశ్వరం పనులు వేగంగా కొనసాగుతున్నందున వచ్చే జూన్ నెలాఖరులోగా సాగు నీరందే అవకాశముందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజేశ్వర్ గౌడ్, నర్సాగౌడ్, రమేష్, గోవర్ధన్, విఠల్‌రావు, అడెందర్, కోక హైమద్, మోహన్, ధన్‌కాంత్, గౌస్, గంగాధర్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాట్స్‌మెన్ జోరు.. బౌండరీల హోరు

✪ ఉదయం సెమీస్ మ్యాచ్‌లు ✪ మధ్యాహ్నం ఫైనల్ పోటీ ✪ స్ప్రైట్ ఈసీసీ కప్-2017

న్యూస్‌టుడే, నిజామాబాద్ క్రీడావిభాగం

నారాయణ విద్యా సంస్థల సౌజన్యంతో నిర్వహిస్తున్న "స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్" 2017 తుది పోరుకు సిద్ధమయింది. బుధవారం ఉదయం సెమీస్ మ్యాచ్‌లు, ఆ పిమ్మట ఫైనల్ పోటీ జరగనుంది. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోరులో ఆరో రోజైన మంగళవారం జరిగిన మ్యాచ్‌లు ఆసక్తికరంగా సాగాయి. సీనియర్స్, జూనియర్స్ మ్యాచ్‌ల్లో బ్యాట్స్‌మెన్ హవా కొనసాగింది. అత్యధికంగా బౌండరీలు నమోదయ్యాయి. టోర్నీకి జిల్లా ప్రాయోజకులుగా ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థలు, కేర్ డిగ్రీ కళాశాల వ్యవహరిస్తోంది. జిల్లా స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం మారయ్యగౌడ్ క్రీడాకారులను పరిచయం చేసుకొని, బ్యాటింగ్ చేసి జూనియర్ మ్యాచ్‌లను ప్రారంభించారు. క్రీడాకారులకు వైద్యసేవలను అందించేందుకు జయ ఆసుపత్రి సిబ్బంది సునీల్, ఆనంద్ హాజరయ్యారు. మ్యాచ్‌లను క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి ఫారస్ పర్యవేక్షించారు. సీనియర్ మ్యాచ్‌లకు ఆకుల నాగరాజు, లలిత్‌రెడ్డి, మహేందర్ అంపైర్లుగా, జి.సందీప్ స్కోరర్‌గా వ్యవహరించారు. జూనియర్ మ్యాచ్‌లకు మహేష్, మణి అంపైర్లుగా, విశాల్ స్కోరర్‌గా ఉన్నారు. మ్యాచ్‌ల ఫలితాలు ఇలా వున్నాయి.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పాలిటెక్నిక్ ప్రిన్సిపల్



మ్యాచ్ ప్రారంభిస్తున్న మారయ్యగౌడ్

సీనియర్స్ విభాగం

వైద్యకళాశాల జట్టు విజయం..

వికెట్-ఏ పై జరిగిన మొదటి మ్యాచ్‌లో ప్రభుత్వ వైద్యకళాశాల నిజామాబాద్ జట్టు 9 వికెట్ల తేడాతో ఎస్వీ డిగ్రీ కళాశాల, నిజామాబాద్ జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్వీ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 48 పరుగులు చేసింది. వైద్య కళాశాల బౌలర్ కార్తిక్ 3 వికెట్లు తీశాడు. వైద్యకళాశాల జట్టు 5 ఓవర్లలోనే కేవలం ఒక వికెట్ కోల్పోయి 50 పరుగులతో సునాయస విజయాన్ని చేజిక్కించుకుంది. జట్టులో వినోద్ 23 పరుగులు చేశాడు.

సాందీపని కామారెడ్డి గెలుపు..

వికెట్-ఏపై జరిగిన రెండోమ్యాచ్‌లో సాందీపని డిగ్రీ కళాశాల కామారెడ్డి జట్టు 22 పరుగుల ఆధిక్యంతో క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల చేపూర్ జట్టుపై గెలుపొందింది. సాందీపని జట్టు 10 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. జట్టులో కమలేష్ 24 పరుగులు, శ్రీకాంత్ 17 పరుగులు చేశారు. క్షత్రియ బౌలర్స్ దిలీప్, అషీతుద్దీన్ చెరో 3 వికెట్లు తీశారు. క్షత్రియ జట్టు 8.3 ఓవర్లలో 53 పరుగులకే ఆలౌటై ఓటమి చవిచూసింది. సాందీపని బౌలర్లలో ఫిర్దోదోస్, జునైద్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

ఆర్కే ఇంజినీరింగ్ జయకేతనం..

వికెట్-ఏపై జరిగిన మూడో మ్యాచ్‌లో ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల బోధన్ జట్టు 8 వికెట్ల తేడాతో వీఆర్ఈసీ నిజామాబాద్ జట్టుపై జయకేతనం ఎగురవేసింది. వీఆర్ఈసీ జట్టు 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 58 పరుగులు చేసింది. ఆర్కే బౌలర్ మాన్సూన్ అలీ 2 వికెట్లు తీశాడు. ఆర్కే జట్టు 5.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 63 పరుగులతో విజయాన్ని అందుకుంది. అబ్దుల్ 28 పరుగులు, మొహిసిన్ 18 పరుగులు చేశారు.

వైద్య కళాశాల విజయబావుటా

వికెట్-బీ పై జరిగిన నాలుగో మ్యాచ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్ జట్టు విజయం సాధించింది. ఎస్‌పీఆర్ డిగ్రీ కళాశాల డిచ్‌పల్లి జట్టు ఇన్నింగ్ ఆడలేక చెతులెత్తేసి బరిలోంచి వైదొలిగింది. మొదట బ్యాటింగ్ చేసిన వైద్య కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 132 పరుగులు చేసింది. జట్టులో సాయిరాం 63 (37బంతులు 4X9, 6X2) పరుగులు చేశారు. మరో ఆటగాడు వినోద్‌నాయక్ 42 (25బంతులు 4X7) పరుగులు చేశాడు. ఇద్దరి భాగస్వామ్యంలోనూ అత్యధిక స్కోరు సాధించిన ఆటగాళ్లుగా నిలిచారు. అంతేకాక వీరద్దరూ ఒపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా వచ్చి చివరి ఓవర్ వరకు ఆడిన ఘనతను దక్కించుకున్నారు. ఆపిమ్మట బ్యాటింగ్ చేయాల్సిన ఎస్‌పీఆర్ డిచ్‌పల్లి జట్టు డిక్లరేషన్ ఇచ్చి ఇంటిదారి పట్టింది.



జూనియర్స్ విభాగం

పాలిటెక్నిక్ నవీపేట్ విజయకేతనం

వికెట్-బీపై జరిగిన మొదటిమ్యాచ్‌లో నవీపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో ఎస్ఎస్ఆర్ కళాశాల నిజామాబాద్ జట్టుపై విజయకేతనం ఎగురవేసింది. ఎస్ఎస్ఆర్ జట్టు 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది. జట్టులో షాకీర్ 35 పరుగులు చేశాడు. జావెద్ 21 పరుగులు చేశాడు. నవీపేట జట్టు 8 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 87 పరుగులతో విజయాన్ని సాధించింది. అజారుద్దీన్ 34 పరుగులతో రాణించాడు.









అజారుద్దీన్(34 పరుగులు), షాకీర్ (35 పరుగులు) ఉదయ్ (39 పరుగులు) సాయికుమార్(44 పరుగులు)

పాలిటెక్నిక్ నిజామాబాద్ జయభేరి

వికెట్-బీపై జరిగిన రెండో మ్యాచ్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిజామాబాద్ జట్టు 9 వికెట్ల తేడాతో శ్రీ శారద కళాశాల నందిపేట్ జట్టుపై విజయభేరి మోగించింది. నందిపేట జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసింది. జట్టులో సాయికుమార్ 44 పరుగులు చేశాడు. పాలిటెక్నిక్ బౌలర్ వర్ధన్ 3 వికెట్లు తీశాడు. పాలిటెక్నిక్ జట్టు 7 ఓవర్లలో వికెట్ నష్టానికి 90 పరుగులతో విజయాన్ని చేజిక్కించుకుంది. జట్టులో ఉదయ్ 39 పరుగులు, రాజేష్ 22 పరుగులు చేశారు.



ఠాకూర్ బాన్సువాడ విజయదుంధుభి

వికెట్-బీపై జరిగిన మూడో మ్యాచ్‌లో ఠాకూర్ కళాశాల బాన్సువాడ జట్టు 7 వికెట్ల తేడాతో క్షత్రియ ఇంజినీరింగ్ డిప్లోమా చేపూర్ జట్టుపై విజయదుంధుభి మోగించింది. క్షత్రియ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 82 పరుగులు చేసింది. ఈ జట్టులో రంజీత్ 37 పరుగులు చేశాడు. ఠాకూర్ బౌలర్స్ అద్నాన్ 3, నవీన్ 3 , ప్రశాంత్ వికెట్ తీశారు. ఠాకూర్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 85 పరుగులతో విజయాన్ని చేరుకుంది. నవీద్ 24 పరుగులు చేశాడు. క్షత్రియ బౌలర్ రోహిత్ 2 వికెట్లు తీశాడు.

శ్రీభారతి కామారెడ్డి గెలిచింది

వికెట్-బీపై జరిగిన నాలుగో మ్యాచ్‌లో శ్రీభారతీ కళాశాల కామారెడ్డి జట్టు 8 వికెట్ల తేడాతో శ్రీ ఆర్యభట్ట కళాశాల కామారెడ్డి జట్టుపై గెలుపొందింది. శ్రీ ఆర్యభట్ట జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 70 పరుగులు చేసింది. జట్టులో అవినాష్ 29 పరుగులు చేశాడు. శ్రీభారతి జట్టు 10 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 73 పరుగులతో విజయాన్ని అందుకుంది. రాజశేఖర్ 35 పరుగులు చేశాడు.

పాలిటెక్నిక్ నవీపట విజయభేరి..

వికెట్-బీపై జరిగిన అయిదోమ్యాచ్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ నవీపేట జట్టు 7 వికెట్ల తేడాతో ఆదర్శ కళాశాల డిచ్‌పల్లి జట్టుపై విజయభేరి మోగించింది. ఆదర్శ జట్టు 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది. నవీన్‌నాయక్ 19 పరుగులు చేశాడు. పాలిటెక్నిక్ బౌలర్స్ సనా 3 వికెట్లు, నోమాన్ 2 వికెట్లు తీశారు. పాలిటెక్నిక్ జట్టు 7.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసి విజయాన్ని చేజిక్కించుకుంది. జట్టులో అస్మద్ 26 పరుగులు, అజారుద్దీన్ 19 పరుగులు చేశారు.

నేటి సెమిస్ మ్యాచ్‌లు

సీనియర్స్ విభాగం

ఉదయం 8 గంటలు: ఆర్.కె.డిగ్రీ, పీజీ కళాశాల కామారెడ్డి X సాందీపని డిగ్రీ కళాశాల కామారెడ్డి

ఉదయం 10.30 గంటలు: ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల బోధన్ X ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్

ఫైనల్ పోరు

మధ్యాహ్నం 1 గంటకు: ఉదయం 8 గంటల మ్యాచ్ విజేత X ఉదయం 10.30 గంటల మ్యాచ్ విజేత

జూనియర్స్ విభాగం

ఉదయం 8 గంటలు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిజామాబాద్ X శ్రీభారతి కళాశాల కామారెడ్డి

ఉదయం 10.30 గంటలు: ఠాకూర్ జూనియర్ కళాశాల బాన్సువాడ X ప్రభుత్వ పాలిటెక్నిక్ నవీపేట

మధ్యాహ్నం 1 గంటకు: ఉదయం 8 గంటల మ్యాచ్ విజేత X ఉదయం 10.30 గంటల మ్యాచ్ విజేత









జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జరుగుతున్న క్రికెట్ పోరు దృశ్యాలు

BANK EXAMS
GENERAL AWARENESS

★ Bank of Maduhra Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught
By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far
The shortest road to speak and write it.'
- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది...
అక్కడంతా
బోలెడు వజ్రాలు....
ఎన్నంటే
టన్నులకు టన్నులు...
ఏ గోడ చూసినా వజ్రాలే...
ఏ గుంజ చూసినా అవే...
అయితే వాటిని
ఎవ్వరూ తియ్యరు...
అస్సలు పట్టించుకోరు...
ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్
Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.

'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ - గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్‌ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

ప్రజావాణికి 23 వినతులు

ప్రగతిభవన్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని ప్రగతిభవన్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి 23 వినతులు వచ్చాయి. ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి వెళ్లిపోగా ఇన్‌ఛార్జి డీఆర్వో వినోద్‌కుమార్, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో శ్రీధర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సోమవారం(జనవరి 1) ప్రభుత్వ సెలవు రోజు కావడంతో మంగళవారం ప్రజావాణి నిర్వహించారు. విషయం చాలా మందికి తెలియక తక్కువ మంది మాత్రమే కలెక్టరేట్‌కు వచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే జరిగింది.

భర్త చేతిలో భార్య హత్య

బోధన్, న్యూస్‌టుడే: బోధన్ పట్టణం రాకాసిపేటకు చెందిన సిలిగింజ లక్ష్మి(45) భర్త రాములు చేతిలో హత్యకు గురయ్యారు. అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్న సమయంలో బంధువులు మృతదేహంపై గాయాలు చూసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే.. రాములు గతంలో రెవెన్యూశాఖ కామ్‌దార్‌గా పని చేసేవారు. విధుల నిర్వహణపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో భార్య సూచన మేరకు ఆయన స్థానంలో వారి కొడుకు ప్రశాంత్‌ను కామ్‌దార్‌గా పెట్టించారు. అప్పటి నుంచి జులాయిగా తిరుగుతున్న రాములు తరచూ భార్యతో గొడవపడేవారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం భార్యతో గొడవపడిన రాములు కోపంతో పార, కర్రతో ఆమె తలపై కొట్టాడు. తీవ్ర రక్తస్రావం జరిగి మృతిచెందారు. తరువాత కొద్ది సేపటికి ఇంటికి వచ్చిన కొడుకు ప్రశాంత్ తల్లి పరిస్థితిని చూసి బంధువులకు లక్ష్మి కిందపడి చనిపోయిందని అబద్ధం చెప్పారు. మంగళవారం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. లక్ష్మి మృతదేహాన్ని దగ్గరి నుంచి చూసిన ఆమె తమ్ముడు పోశెట్టి తలపై గాయాలు గమనించారు. ఆమె ప్రమాదవశాత్తూ చనిపోలేదని భావించి మంగళవారం మధ్యాహ్నం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రభాకర్ ఘటనా స్థలానికి వెళ్లి రాములుపై అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. మృతదేహాన్ని మరణోత్తర పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించి, నిందితుడితోపాటు అతనికి సహకరించిన కొడుకుపైనా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.


లక్ష్మి మృతదేహం

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామా
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి. యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.

★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్



కోర్టు చౌరస్తా నుంచి నగర పాలక సంస్థ కార్యాలయం దారిలో మొన్న తవ్వారు... పనులు చేశారు... పూడ్చారు... మళ్లీ తవ్వకాలు మొదలుపెట్టారు



ఎన్టీఆర్ చౌరస్తా నుంచి రైల్వేకమాన్ వరకు గల రహదారిపై దుమ్ము లేవడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

దుమ్ము.. దమ్ము..



మూడు నెలల నుంచి రైల్వే కమాన్ వద్ద జరుగుతున్న పనులు

నిజామాబాద్ నగరంలో ప్రధాన రోడ్లపై ఒక వైపు మిషన్ భగీరథ, మరోవైపు భూగర్భ మురుగు కాలువ పనులు చేపడుతున్నారు. నెలల తరబడి తవ్వకాలు చేస్తున్నారే తప్పా పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. కోర్టు చౌరస్తా నుంచి కంఠేశ్వర్ రైల్వే వంతెన వరకు గత మూడు నెలల నుంచి పనులు చేస్తున్నా పూర్తి కావడం లేదు. ఇది జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారి. సినిమా హాలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మూర్, ఆదిలాబాద్, కరీంనగర్ వెళ్లే వాహనాలు ఈ దారి గుండానే వెళ్లాలి. ఇలాంటి ప్రధాన రహదార్లపై పనులు చేస్తున్నప్పుడు త్వరగా పనులు పూర్తి చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో పనులు పూర్తికాక రోడ్లపై గుంతలు, మట్టి, దుమ్ముతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ము కళ్లలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. శ్వాసకోశ వ్యాధుల భారిన పడుతున్నారు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో పనులు నత్తనతకన సాగుతున్నాయి. ఈ సంవత్సరంలోనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని పనులు త్వరగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **- ఈనాడు, నిజామాబాద్**



తవ్వకాల్లో తెగిన టెలిఫోన్ వైర్లు, పగిలిన మంచి నీటి పైపులు

ఈటీవీ తెలంగాణ ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణ ఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం.నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

24 గంటల సరఫరా ఘనత తెరాస ప్రభుత్వానిదే

ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్

కామారెడ్డి, న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్న ఘనత తెరాస సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర విభజనకు ముందు తెలంగాణ ఏర్పడితే చిమ్మచీకట్లు అలుముకుంటాయని గత ముఖ్యమంత్రి కిరణ్‌రెడ్డి పేర్కొన్నారని, దిల్లీలో వార్‌రూంలో సోనియాకు ఇదే విషయాన్ని వివరించి రాష్ట్రం రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. కానీ, కేసీఆర్ ముఖ్యమంత్రైన తర్వాత ఆర్నెల్లల్లోనే వ్యవసాయ రంగానికి 12 గంటల విద్యుత్తు సరఫరా చేసిన ఘనత దక్కిందన్నారు. మూడున్నర ఏళ్ల కాలంలో 24 గంటలకు పెంచారన్నారు. దేశం యావత్తు రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు.

జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రతిభ

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సైన్స్ కాంగ్రెస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి మహేందర్‌రెడ్డి బృందాన్ని మంగళవారం జిల్లా పాలనాధికారి సత్యనారాయణ అభినందించారు. జాతీయ స్థాయిలో 800 ప్రాజెక్టులు రాగా దోమకొండ మండలం అంబారిపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బృందం 20వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ. . విద్యార్థులు విజ్ఞానంపై ఆసక్తి చూపాలన్నారు. భవిష్యత్తులో మరింత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మదన్‌మోహన్, ఎన్‌సీఎస్‌సీ జిల్లా సమన్వయకర్త రాంరెడ్డి, సెక్టోరియల్ అధికారి గంగాకిషన్, అనంతరావు, ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా పాలనాధికారి సత్యనారాయణ

ప్రజావాణికి సమయానికి రావలసిందే

ఆలస్యంపై కుంటి సాకులు చెప్పవద్దు ♦ అధికారులను మందలించిన ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రగతిభవన్, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కరించేందుకు చేపట్టిన ప్రజావాణిని అధికారులు ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతివారం ఉదయం నిర్వహించే ప్రజావాణికి అధికారులందరు ఉదయం 10.30 గంటల వరకు రావాలని, ఆలస్యంపై కుంటి సాకులు చెప్పవద్దంటూ ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అధికారులపై ఆగ్రహించి మందిలించారు. కలెక్టరేట్‌లోని ప్రగతిభవన్ సమావేశం మందిరంలో మంగళవారం ప్రజావాణి సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటేనే ప్రజలు కలెక్టరేట్‌కు వస్తారని, అలాంటి వారికి జిల్లా అధికారులుగా మనం సరైన సమాధానం ఇవ్వాలన్నారు. కానీ కొందరు అధికారులు సరిగా మాట్లాడకుండా..సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నట్లు తెలిసిందన్నారు. ఇక నుంచి అలా చేయవద్దని, ప్రతి ఒక్కరితో మంచిగా మాట్లాడాలని, కార్యాలయాల్లో దస్త్రాలు పెండింగ్‌లో ఉంచవద్దని, ఎప్పటికప్పుడు పరిశీలించి పూర్తి చేయాలన్నారు. కింది స్థాయిలో ఏం జరుగుతుందో జిల్లా అధికారులు తెలుసుకోవాలని, కానీ కొందరూ అదేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. తమ పనితీరు సరిగా లేదని అధికారులకు నోటీసులు ఇచ్చినా దానికి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుండటం పట్ల మండిపడ్డారు. నోటీసులు తీసుకున్న వారు అందులో పేర్కొన్న విధంగా గడువులోగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని, ప్రజావాణి ఫిర్యాదులపై ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పలు పత్రికల్లో కథనాలు వస్తే అధికారులు స్పందించాలని, రాసిన కథనంలో నిజం ఉందా లేదా అనేది విచారణ చేయాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కానీ అధికారులు ఎవరూ స్పందించడం లేదని చెప్పారు. ప్రజావాణికి జిల్లా అధికారులు కచ్చితంగా హాజరు కావాలని, రానిపక్షంలో తన కింది స్థాయి అధికారిని పూర్తి సమాచారంతో పంపించాలని, తమ శాఖకు చెందిన ప్రజావాణి ఫిర్యాదులను రిజిస్టర్‌లో రాసి ఉంచాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజావాణికి కచ్చితంగా రావాలన్నారు. గ్రామాల్లో సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తుంటాయని వాటిని ఈవోపీఆర్డీలు పరిష్కరించాలని కోరారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన ఐసీడీఎస్ అధికారిణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క అధికారి ఇక నుంచి నిర్లక్ష్యం వీడి కొత్త సంవత్సరంలో బాధ్యతగా పని చేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని చెప్పారు. సమావేశంలో ఇన్‌ఛార్జి డీఆర్వో వినోద్‌కుమార్, డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో శ్రీధర్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

ఆర్మూర్

పశువులకు గాలికుంటు టీకాలు

జీజీనడ్కుడ(నందిపేట్), న్యూస్‌టుడే: మండలంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం కొనసాగుతుంది. మంగళవారం జీజీ నడ్కుడలో పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి లక్కం ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తమ పశువులకు టీకాలు వేయించాలన్నారు. ఇందులో స్థానిక నాయకులు కట్ట మల్లారెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాకు తరలిరావాలి

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: సర్పంచి ఎన్నిలను పాత పద్ధతిలోనే నిర్వహించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యదర్శి పోల సుధాకర్ తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్న ధర్నాలో పార్టీలకతీతంగా పాల్గొనాలని కోరారు. సర్పంచి ఎన్నికలు పరోక్ష పద్ధతిన కాకుండా ప్రత్యక్ష విధానమే ఉండాలని డిమాండ్ చేశారు.

ఘాట్‌రోడ్డుకు మోక్షమెప్పుడో..?

● నిధులున్నా జరగని పనులు

(న్యూస్‌టుడే, ఆర్మూర్)

ఆర్మూర్‌లోని ప్రసిద్ధ నవనాథ సిద్దులగుట్టకు రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుండగా గుట్టపైకి ఉన్న ఘాట్ రోడ్డు అధ్వానంగా మారింది. ఘాట్‌రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రత్యేకశ్రద్ధతో నిధులు మంజూరు చేయించినప్పటికీ గుత్తేదారులు ముందుకురాకపోవడంతో పనుల్లో అంతులేని జాప్యం జరుగుతోంది. నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా పనులు జరగకపోవడంతో ప్రజలు అవస్థపడుతున్నారు.


జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడానికి అన్ని అవకాశాలు ఉన్న సౌకర్యాల కల్పనలో ఆమడదూరంలో ఉంది. గతంలో ప్రజలు గోల్‌బంగ్లా సమీపంలోని మెట్లమార్గంగుండా వెళ్లేవారు. ఆ మార్గం ప్రజలు ఇబ్బందిగా ఉందని 15 ఏళ్ల క్రితం ఆర్మూర్ సర్పంచిగా ఉన్న రాంచందర్‌హండే ఘాట్‌రోడ్డును నిర్మించారు. ఈ ఘాట్‌రోడ్డుగుండా వాహనాలు నేరుగా గుట్టపైకి వెళ్లే అవకాశం ఏర్పడింది. అప్పట్లో నిధుల కొరత కారణంగా ఘాట్‌రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించలేదు. అక్కడక్కడా రక్షణగోడలు బలిష్ఠంగా లేకపోవడంతో ఒక్కో రాయి కూలుతోంది. నల్లని పెద్ద పెద్ద రాళ్లను ఒకదానిపై మరొకటి పేర్చినట్లు ఉండడం, రక్షణ గోడలు లేకపోవడంతో కూలుతాయని ప్రజలు ఆందోళన గురవుతున్నారు. రోడ్డు బాగా లేకపోవడంతో భయంతో కొందరు మధ్యలోనే వాహనాలను నిలిపేసి నడుచుకుంటూ వెళుతున్నారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గుట్టపై మహా చండీయాగం నిర్వహించిన అనంతరం సిద్దులగుట్టకు భక్తుల తాకిడి పెరిగింది. సోమవారమైతే భక్తుల సంఖ్య అపరిమితంగా ఉంటోంది. నూతన సంవత్సరం సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఘాట్‌రోడ్డుపై రాకపోకలు సాగించడానికి కొంత ఇబ్బంది పడ్డారు.



రక్షణ గోడలేని ఘాట్‌రోడ్డు

ముందుకు రాని గుత్తేదారులు

సిద్దులగుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ఆలోచనతో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి రూ.12కోట్ల అంచనాతో ప్రతిపాదనలు తయారుచేయించి ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి ఘాట్‌రోడ్డు నిర్మాణానికి రూ.4.70కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో ఘాట్‌రోడ్డు నిర్మాణంతోపాటు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించడం, మూలమలుపులవద్ద రక్షణ ఏర్పాట్లు పనులు చేపట్టవలసి ఉంది. నిధులు మంజూరై దాదాపు ఏడాది కావస్తోంది. రోడ్లు, భవనాలశాఖ అధికారులు ఇప్పటికే మూడుసార్లు టెండర్లు పిలిచారు. పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకురావడం లేదు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రత్యేకంగా కొంతమంది గుత్తేదారులతో మాట్లాడి ఒప్పించడానికి ప్రయత్నించారు. వారు ఘాట్‌రోడ్డు అనేసరికి ఆసక్తి కనబర్చడంలేదు. పనులపై అవగాహన లేక గుత్తేదారులు వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తోంది. నిధులు సరిపోవనే భావనతో గుత్తేదారులు ముందుకురావడం లేదనే అభిప్రాయం ఉంది. అవసరమైతే అంచనాలు సవరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.



జారి పడుతున్న రాళ్లు

త్వరలో పనులు చేపడతాం

ఆశన్నగారి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే

'సిద్దులగుట్టకు ఘాట్‌రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనా, గుత్తేదారులు ముందుకురాపోవడంతో పనులు మొదలు కావడంలేదు. అవసరమైతే అంచనాలను సవరించాలని అధికారులకు చెప్పాం. మరోసారి టెండర్లను ఆహ్వానిస్తాం. గుత్తేదారుతో మాట్లాడి పనులు చేయడానికి ముందుకువచ్చేలా చూస్తా. త్వరలో పనులు ప్రారంభింపజేస్తాం.



దైనందినిని విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

పీఆర్టీయూ దైనందిని విడుదల

నందిపేట్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో దైనందినిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండలాధ్యక్షులు కిషన్ మాట్లాడుతూ.. దైనందినిలో విద్య రంగానికి సంబంధించిన వివిధ అంశాలను పొందుపరిచామన్నారు. ఇందులో తహసీల్దారు ఉమాకాంత్‌రావు, ఎంపీడీవో నాగవర్ధన్, ఎంఈవో లింగన్న, ఈవోపీఆర్డీ రవీశ్వర్‌గౌడ్, పీఆర్టీయూ నాయకులు భూషన్, ముత్తెన్న, సుభాష్, ప్రసాద్, శర్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు బెంచీలు ఇతర సామగ్రిని అందజేస్తున్న సొసైటీ ప్రతినిధులు

పాఠశాలకు బెంచీల వితరణ

గుత్ప(మాక్లూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: మాక్లూర్ మండలం గుత్ప గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు ఇండస్ట్రియల్ అగ్రికల్చరల్ ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో 30 బెంచీలు, 3 టేబుల్స్, 1 బీరువాలను మాక్లూర్ ఎంఈవో రాజ్‌గంగారెడ్డి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి మంచి ఉత్తీర్ణత సాధిస్తే జిల్లాలో ఉన్న వారు పాఠశాల అభివృద్ధికి ముందుకొస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి దొడ్లే లక్ష్మి, ఎస్ఎంసీ ఛైర్మన్ శేఖర్, సునిత, అతీఖుల్లా, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో మెరుగైన వైద్య సేవలు

దేగాం(ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబ్‌లను అందజేసింది. అందులో భాగంగా మంగళవారం ఆర్మూర్ మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పర్యవేక్షకులు వై.శంకర్ మహిళా ఆరోగ్య కార్యకర్తలకు ట్యాబ్‌లు అందజేశారు. గర్భిణుల వివరాలు నమోదు, ప్రసవాలు, కేసీఆర్ కిట్టు, అందించిన టీకాలు తదితర సమాచారాన్ని ఈ ట్యాబ్‌లో పొందుపర్చాల్సి ఉంటుందన్నారు. దీంతో పూర్తిస్థాయి సమాచారం జిల్లా, రాష్ట్రస్థాయికి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ట్యాబ్‌తోపాటు నెలకు 1.2 జీబీ ఇంటర్నెట్‌తో అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమన్వయకర్త నారాయణ, ఆరోగ్య పర్యవేక్షకులు విక్టోరియా, నారాయణ, హెచ్ఈవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



దేగాంలో ఆరోగ్యకార్యకర్తలకు ట్యాబ్‌లు అందజేస్తున్న శంకర్

ఆలయంలో యజ్ఞం, అన్నదానం

ఆలూర్(ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్మూర్ మండలం ఆలూర్‌లోని కండెరాయుడు మల్లన్న ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, యజ్ఞం, అన్నదానం కార్యక్రమాలను నిర్వహించారు. వీడీసీ ఆధ్వర్యంలో మల్లన్న ఆలయంలో నిర్వహించిన కార్యక్రమాలకు మంగిరాములు మహారాజ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు సామూహికంగా యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి కల్యాణోత్సవం

ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం ఆర్మూర్ మండలం పెర్కిట్-కొటార్మూర్‌లోని రమా సత్యనారాయణ ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ పూజారి ప్రభాకరశర్మ తెలిపారు. మోతె రామాగౌడ్ దంపతులు సత్యనారాయణస్వామి కల్యాణం, వ్రతం, అన్నదానం చేశారు. భక్తులు, మహిళలు, భక్తులు భారీగా తరలివచ్చారు.



పెర్కిట్ రమా సత్యనారాయణ ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం

పాత పద్ధతిలోనే సర్పంచి ఎన్నికలు కొనసాగించాలి

నందిపేట్, న్యూస్‌టుడే: సర్పంచి ఎన్నిక విధానంలో మార్పులు చేయకుండా పాత పద్ధతినే కొనసాగించాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి పోల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేగం యాదగౌడ్ తెలిపారు. నందిపేట్‌లో మంగళవారం వారు నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పరోక్ష పద్ధతిలో సర్పంచి ఎన్నికలు నిర్వహిస్తే పారదర్శకత లోపిస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులు వార్డు సభ్యులను బెదిరించి స్వార్థ రాజకీయాలు చేస్తారన్నారు. దీంతో ప్రజాస్వామ్యానికి లాభం కన్న నష్టమే ఎక్కువవుతుందన్నారు. సర్పంచి ఎన్నికలను పాత విధానంలోనే కొనసాగించాలని తెదేపా ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్‌లో నిరాహార దీక్షను చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు తహసీల్దారు కార్యాలయం ఎదుట దీక్ష ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని వారు కోరారు. సమావేశంలో నాయకులు జ్యోతి నారాయణ, లక్ష్మీనారాయణగౌడ్, మల్లేష్, ఆనంద్, ఫెరోజ్, శంకర్, మోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెదేపా నాయకులు

ప్రత్యేక ఇంక్రిమెంట్‌కు హర్షం

ఆర్మూర్, న్యూస్‌టుడే: వ్యవసాయరంగానికి నిరంతర విద్యుత్తును అందించడానికి సహకరించిన విద్యుత్తు సంస్థ ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షనీయమని విద్యుత్తు 1104 యూనియన్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు రాజేందర్, ప్రధాన కార్యదర్శి కె.నరేందర్‌నాయక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 24గంటల విద్యుత్తు ఇవ్వాలన్న సంకల్పానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారన్నారు. ఉద్యోగులకు నూతన సంవత్సర కానుకగా ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. గురువారం హైదరాబాద్‌లో విద్యుత్తుశాఖ మంత్రి జగదీష్‌రెడ్డి చేతులమీదుగా 1104 యూనియన్ దైనందినిని ఆవిష్కరణ ఉందని, విద్యుత్తు సంస్థ ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని కోరారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని యూనియన్ నాయకులు మంగళవారం ఆర్మూర్ విద్యుత్తు డీఈ సాలియానాయక్, ఏడీఈ లక్ష్మన్‌నాయక్, ఏఏవో రాజేంద్రప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో నాయకులు ఎస్.గంగారాం, సురేష్‌బాబు, నర్సయ్య, వేణుగోపాల్, షకీల్, అర్జున్, రాజేశ్వర్, మహిపాల్, సీతారాం, రవి తదితరులు పాల్గొన్నారు.



డీఈ సాలియానాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

ఆర్మూర్

అభివృద్ధి పనులపై గ్రామసభ

ఆర్మూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెర్కిట్‌లో మంగళవారం సర్పంచి లక్కారం విజయలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. గ్రామంలోని పారిశుద్ధ్యం, ఇతర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామంలో నిర్వహిస్తున్న పనుల గురించి వివరించారు. గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు.

త్వరలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

ఆర్మూర్, న్యూస్‌టుడే: ఆర్మూర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని తహసీల్దార్ కార్యాలయం పక్కనే నిర్మించడానికి ప్రభుత్వం అంగీకరినట్లు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి కలెక్టర్‌కు లేఖరాశారని పేర్కొన్నారు. ప్రజలకు అన్నివిధాల సౌలభ్యంగా ఉంటుందనే అభిప్రాయంతో అక్కడే క్యాంప్ కార్యాలయం నిర్మించాలని కోరగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగీకారం తెలిపిందన్నారు. అనుమతి రావడం ఆలస్యం కావడంతో క్యాంప్ కార్యాలయ నిర్మాణంలో జాప్యం జరిగిందన్నారు. నిర్మాణానికి ఇబ్బందులు తొలగిపోవడంతో త్వరలో కార్యాలయ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం



కాకతీయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మానిక్‌బండార్(మాక్లూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని మానిక్‌బండార్‌లో మంగళవారం కాకతీయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ రామకోటేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ శిబిరంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చర్మవ్యాధినిపుణులు విద్యాసాగర్‌రావు మాట్లాడారు...ఎయిడ్స్ అంటూ వ్యాధి కాదని, విద్యార్థులు ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. ఎయిడ్స్ భూతాన్ని తరిమేయడం మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. యువత చెడుదారినా వెళ్లకుండా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రామకోటేశ్వర్‌రావు మాట్లాడుతూ... ఎన్ఎస్ఎస్ శిబిరం గ్రామంలో ఏడురోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. వారం రోజుల్లో రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కంటి శిబిరం, దంత వైద్య, ఆరోగ్యం శిబిరాలు, స్వచ్ఛ భారత్, మూఢనమ్మకాలపై అవగాహన తదితర అంశాల్లో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సాయరెడ్డి, ఎస్టేట్ మేనేజర్ నాగేశ్వర్‌రావు, ఎన్ఎస్ఎస్ అధికారి అంజని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి రోప్‌స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థిని లక్ష్మీప్రసన్నను సన్మానిస్తున్న నాయకులు

వేల్పూర్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి అండర్-14 రోప్ స్కిప్పింగ్ పోటీలకు వేల్పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన లక్ష్మీప్రసన్న ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు రేణుక అన్నారు. ఇటీవల ఆదిలాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాన్ని సాధించిందన్నారు. ఈ నెల 3 నుంచి 8 వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రెగుల్ల రాములు, గ్రామ సర్పంచి నీరడి భాగ్య, మండల విద్యాధికారి లింగమూర్తి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ ఛైర్మన్ ప్రసాద్ పాల్గొన్నారు.

మిషన్ కాకతీయ పనుల ప్రారంభం

దొన్‌కల్(మోర్తాడ్), న్యూస్‌టుడే: దొన్‌కల్‌లోని నడిమికుంట, దరఖాస్‌కుంటల్లో మంగళవారం మిషన్‌కాకతీయ పనులు ప్రారంభమయ్యాయి. మోర్తాడ్ ఎంపీపీ చిన్నయ్య పనులను ప్రారంభించారు. దరఖాస్‌కుంటకు రూ.33.35 లక్షలు, నడిమికుంటకు రూ.24.45 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కుంటల కంది 110 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచి హన్మాగౌడ్, తెరాస నాయకులు ఏలియా, పూర్ణానందం, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ ఆకుల లలిత

ఆలూర్ (ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రాంతీయ పార్టీలు వస్తూ పోతుంటాయని వాటి పెద్దగా ఒరిగేది ఏమి ఉండదని కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఆకుల లలిత అన్నారు. ఆర్మూర్ మండలం ఆలూర్‌లో రూ. 5 లక్షల ఎమ్మెల్సీ నిధులతో నిర్మిస్తున్న దేవాంగ సంఘం సామాజిక భవనానికి మంగళవారం శంకుస్థాపన చేసి ఆమె మాట్లాడారు. స్థానిక సంస్థలతోపాటు చట్టసభలైన అసెంబ్లీ, పార్లమెంటులో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ వల్లనే సాధ్యమయ్యిందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయంబర్సుమెంట్ చెల్లించకపోవడంతో సర్టిఫికెట్లు అన్నీ కళాశాలల్లోనే ఉండిపోవడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో తెరాస ప్రభుత్వం విఫలమైందన్నారు. బీసీలకు సబ్‌ప్లాన్ అమలుచేసి, ప్రత్యేకంగా బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో బీసీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆలూర్‌ను మండల కేంద్రంగా చేస్తామని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆలూర్ గురడి రెడ్డి సంఘం రూ. 5 లక్షలు, మున్నూరు కాపు సంఘం భవనానికి రూ.5 లక్షలు, దేవాంగం సంఘం చిన్న తర్పుకు రూ.3 లక్షలు, గ్రామంలో శ్మశానవాటికకు రూ. 12 లక్షల నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని వివిధ కుల సంఘాల ప్రతినిధులు సన్మానించారు. అనంతరం గ్రామంలో చౌడేశ్వరీదేవి, కండెరాయుడు మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూర్ మాజీ సర్పంచి సంతోష్‌రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ కంచెట్టి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు సాయరెడ్డి, భోజారెడ్డి, ముత్యంరెడ్డి, మల్లారెడ్డి, సుభాష్, శ్రీనివాస్, శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఆకుల లలితను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

మహిళలే కీలక పాత్ర పోషించాలి

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో మహిళలే కీలక పాత్ర పోషించాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లూ అన్నారు. మంగళవారం పట్టణంలోని 13వ వార్డులో ఆమె పర్యటించి మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ..తడి, పొడి చెత్తను వేరు చేయడం, సర్వేక్షణ్ యాప్ ద్వారా సమస్యలను దృష్టికి తీసుకురావడంపై మహిళలకు అవగాహన కల్పించారు. చెత్తను ఆరుబయట పారేయకుండా పట్టణంలో ఇంటింటికి అందజేస్తున్న చెత్త బుట్టల్లో నిల్వ చేయాలన్నారు. కాలనీకి వచ్చే బల్దియా వాహనాల్లో చెత్తను వేయాలని కోరారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్ది మంచి ర్యాంక్ సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలన్నారు. అనంతరం పట్టణంలోని డంప్ యార్డును పరిశీలించి తడి, పొడి చెత్తలు వేరుచేసి ఎరువుల తయారీకి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఛైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వన్నెల్ దేవి లత, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న, మెప్మా టీఎంసీ ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మహిళా సమాఖ్య ప్రతినిధులతో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్ పర్సన్

విద్యార్థులకు గోరుముద్ద



ఆలూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు అందజేస్తున్న ప్రతినిధులు

ఆలూర్(ఆర్మూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రత్యేక తరగతుల ద్వారా పదోతరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మంగళవారం మండలంలోని ఆలూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మన్ మల్లేష్ విద్యార్థులకు బిస్కెట్ పాకెట్లను అందజేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి రోజు అల్పాహారంగా అందజేస్తామని ప్రధానోపాధ్యాయుడు లింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో అల్పాహార ప్రారంభం



విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేస్తున్న కౌన్సిలర్ ద్యాగ ఉదయ్

ఆర్మూర్ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ఇచ్చే కార్యక్రమాన్ని మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని రాంమందిర్ ఉన్నత పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ ద్యాగ ఉదయ్ ప్రారంభించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న వారికి నీరసం రాకుండా ఉండడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల ప్రధనోపాధ్యాయుడు చలం తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ పుప్పాల రత్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మాక్లూర్, న్యూస్‌టుడే: ఆర్మూర్ శాసనసభ్యుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డిని మంగళవారం మాక్లూర్ మండలానికి చెందిన పలువురు గిరిజన సంఘం నాయకులు సన్మానం చేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ పీర్‌సింగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వెళ్లిన వారు బంజారా భవనానికి రూ.50లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అడిగిందే తడవుగా నిధులు మంజూరు చేసినందుకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిరిజన సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కిషన్‌నాయక్, రాయ్‌సింగ్, గణపతినాయక్, చందర్‌నాయక్, మాక్లూర్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాచర్ల గంగారాం తదితరులు పాల్గొన్నారు.

తెరాసలో చేరిక

నందిపేట్: మండల ఆటో యూనియన్ నాయకులు తెరాసలో చేరారు. మంగళవారం హైదరాబాద్ వెళ్లి యూనియన్ నాయకులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని సమంక్షలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పనితీరు నచ్చి పలువురు తెరాసలోకి వస్తున్నారన్నారు. ఇందులో నందిపేట్ సర్పంచి శాకీర్‌హుస్సేన్, ఎంపీటీసీ సభ్యుడు బాల గంగాధర్, ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

డైనందిని ఆవిష్కరణ

ఆర్మూర్, న్యూస్‌టుడే: తెలంగాణ ఎస్ఎఫ్‌సీ ఆఫీసర్స్, ఎంప్లాయీస్ అసోసియేషన్ డైనందినిని మంగళవారం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఆర్మూర్: తెరాస నాయకులు పలువురు మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని సన్మానించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పురపాలక వైస్‌ఛైర్మన్ మోత్కురి లింగాగౌడ్, తెరాస రాష్ట్ర నాయకుడు ఖాందేష్ శ్రీనివాస్, కౌన్సిలర్లు కొక్కుల రమాకాంత్, మల్యాల రాజబాబు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి సన్మానిస్తున్న గిరిజన సంఘం నాయకులు

బాన్సువాడ

సమష్టి సహకారంతోనే అభివృద్ధి

అక్బర్‌నగర్, అంబం(రుద్రూర్), న్యూస్‌టుడే: సమష్టి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచులు పేర్కొన్నారు. మండలంలోని అంబం, అక్బర్‌నగర్, రుద్రూర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఇందూరు సాయిలు మృతికి అధికారులు సంతాపం తెలిపారు.

నేడు గ్రామ సభలు

నెమ్లి, బొమ్మన్‌దేవ్‌పల్లి, బొప్పాస్‌పల్లి, సంగెం(నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: మండలంలోని నెమ్లి, బొమ్మన్‌దేవ్‌పల్లి, బొప్పాస్‌పల్లి, సంగెం, నస్రుల్లాబాద్, మైలారం గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భరత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈ సభలను నిర్వహిస్తున్నామన్నారు.

'ఆదర్శ'ం రైతు మిత్ర సంఘం



సమావేశమైన సంఘ సభ్యులు(పాతచిత్రం)

న్యూస్‌టుడే, హెగ్డోలి(కోటగిరి)

వ్యవసాయ రంగంలో అధునాతన పరిజ్ఞానంతో పాటు పొదుపు పట్ల రైతులు మక్కువ చూపేందుకు ప్రభుత్వం 2003లో రైతు మిత్ర సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అయితే వీటికి సరైన ప్రోత్సాహం కరవు అవడంతో పలు సంఘాలు కుంటుబడ్డాయి. కానీ ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడని ఒక సంఘం మాత్రం నిలదొక్కుకుంది. ప్రతినెల పొదుపు చేస్తూ నేడు రూ. లక్షల నిలువతో ఆదర్శంగా నిలుస్తోంది. ఆ రైతు సంఘమే కోటగిరి మండలం హెగ్డోలి ఆదర్శ రైతు మిత్ర సంఘం.

అన్నదాతకు అన్నివేళలా అందుబాటులో ఉండి సేద్యంలో అధునాతన పరిజ్ఞానంపై అవగాహన కల్పించి అధిక దిగుబడులు సాధించేలా వారిని ప్రోత్సహించేందుకు 2003లో రైతు మిత్ర సంఘాలను ఏర్పాటుచేశారు. వారికి పొదుపులు అలవాటు చేసి ఆదర్శంగా నడుస్తున్న వాటికి ప్రభుత్వం రివాల్వింగ్ ఫండ్ ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో జిల్లాలో రెండు వేలకు పైగా వీటిని ఏర్పాటు చేశారు. మండలంలో 257 సంఘాలు ఏర్పడ్డాయి.

ప్రస్తుతం 124 మాత్రమే

సంఘాలకు తగిన ప్రోత్సాహం లభించకపోవడంతో క్రమక్రమంగా మరుగున పడ్డాయి. జిల్లాలో ప్రస్తుతం 124 సంఘాలు మాత్రమే కొనసాగుతున్నాయి. హెగ్డోలి ఆదర్శ రైతు మిత్ర సంఘం మాత్రం పొదుపులో ముందుంది. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి లబ్ధిరాకపోయినా ఇబ్బంది లేదని, నెలనెల పొదుపులు చేస్తూ వాటినే అవసరాలకు వినియోగించుకుంటూ లబ్ధిపొందుతున్నారు.

రూ. ఎనిమిది వందలతో..

2003లో కేవలం రూ. 800 తో ప్రారంభమైన ఈ సంఘం నేడు రూ. 3.25 లక్షల టర్నోవర్ కలిగి ఉంది. సంఘం ఏర్పడ్డ నాటి నుంచి సభ్యులు నెలకు రూ. 50కి తగ్గకుండా పొదుపు చేస్తున్నారు. సంఘ సభ్యుల్లో అవసరమున్న వారు తమకు అవసరమైన మేరకు సంఘం నుంచి రుణం పొందేందుకు వీలు కల్పించారు. రైతులు తీసుకున్న రుణం, వడ్డీ ఒకే సారి చెల్లించడం కష్టమైనట్లయితే వడ్డీ చెల్లిస్తూ అనువైనప్పుడు అసలు చెల్లించే వెసులుబాటు కల్పించారు.

కొనుగోలు కేంద్రం నిర్వహణ ఇవ్వాలి

- అర్జున్‌రావు, సంఘం అధ్యక్షుడు



మా సంఘానికి ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణతో పాటు విత్తన విక్రయ కేంద్రాల నిర్వహణ బాధ్యతలను ఇచ్చి ప్రోత్సహించాలి. సంఘం ఏర్పాటు చేసినప్పటి నుంచి నేటి వరకు క్రమం తప్పకుండా పొదుపు చేస్తున్నాం. తమ సంఘం నుంచే రుణం తీసుకుని సులభంగా చెల్లించుకుంటున్నాం.

వడ్డీ వ్యాపారుల బెడదలేదు

- హన్మంతు, సంఘ సభ్యుడు



పంటల సాగు కోసం రూ. 3 వడ్డీకి ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు తెచ్చుకునేవాళ్లం. బంగారం, పొలం తాకట్టు పెడితే గానీ వ్యాపారులు రుణం ఇచ్చేవారు కాదు. ప్రస్తుతం వడ్డీ వ్యాపారుల బెడద లేదు. సంఘం నుంచి తక్కువ వడ్డీకి రుణం తీసుకుంటున్నాం. పంట సాగుకు సంఘం నుంచి రూ. 20 వేలు రుణం తీసుకున్నాను.

అధికారులు ప్రోత్సహించాలి

- సాయిలు, సంఘ సభ్యుడు



సంఘ అభివృద్ధికి అధికారులు ప్రోత్సహించాలి. రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యంత్రాలను రాయితీపై ఇస్తే సంఘం మరింత అభివృద్ధి చెందుతుంది. సంఘం ద్వారా ఏదైనా వ్యాపార నిర్వహణకు రుణం అందించాలి. సంఘం నుంచి రూ. 20 వేలు రుణం తీసుకుని పంటల పెట్టుబడులకు వాడుకున్నాను.



విద్యార్థులకు బ్యాగులను అందజేస్తున్న ఎన్ఆర్ఐ పట్లోల మోహన్‌రెడ్డి

పాఠశాల అభివృద్ధికి సహాయం

నెమ్లి(నస్రుల్లాబాద్), న్యూస్‌టుడే: నెమ్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎన్ఆర్ఐ పట్లోల మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులకు 200 బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన కుమార్తె సుచరిత తాను జమ చేసుకున్న డబ్బులతో ఇలా బ్యాగులను పంపిణీ చేయమని కోరిందన్నారు. ఆంగ్ల మ్యాధమం పదోతరగతి విద్యార్థిని ప్రమీల అర్ధవార్షిక పరీక్షలో ప్రథమ స్థానం సాధించడంతో ప్రోత్సాహకంగా రూ. 10 వేల నగదు పురస్కారం అందజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయులు వెంకట్రావ్, శోభన్, భాస్కర్, కిషన్, శ్రీనివాస్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



ఎక్లాస్‌పూర్‌లో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

ఉపాధ్యాయ కాలమానిని ఆవిష్కరణ

కోటగిరి, న్యూస్‌టుడే: మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ కాలమానిని ఎంపీపీ సులోచన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన ప్రైవేటుకు దీటుగా ఉండాలన్నారు. కార్యక్రమానికి ముందు తపస్ కాలమానిని ఎంఈవో నరేశ్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండలాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి సాయిబాబా, తపస్ మండలాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాన్సువాడ పట్టణం: ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కాలమానిని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాన్సువాడలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు కష్టపడితే పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లచ్చిరాంనాయక్, ప్రధాన కార్యదర్శి పాండురంగం, తేజానాయక్, కన్నిరాం, ప్రతాప్‌సింగ్, చంద్రశేఖర్, గోపి, హరినాథ్, ప్రవీణ్, లక్ష్మణ్, శంకర్, రాంచందర్, సురేందర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వర్ని(రుద్రూర్): మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో తపస్, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘాల కాలమానిలను మండల విద్యాధికారిణి శాంతకుమారి మంగళవారం ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్టీయూ కాలమానిని ఎంపీడీవో వేణుగోపాల్, తహసీల్దార్ హరిబాబు ఆవిష్కరించారు.



వర్నిలో కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



ఫిర్యాదు చేస్తున్న మహిళలు

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వర్ని(రుద్రూర్), న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వేణుగోపాల్, తహసీల్దార్ హరిబాబు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యనారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు సకాలంలో తపాలా సిబ్బంది పింఛన్లు అందించడంలేదని సుమారు 50 మంది మహిళలు ఫిర్యాదు చేశారు. రోజూ తపాలా కార్యాలయానికి వచ్చి తిరిగి వెళ్లిపోతున్నామని వాపోయారు. ఈ విషయమై స్పందించిన అధికారులు జిల్లా తపాలాశాఖ ఉన్నతాధికారులతో చరవాణిలో మాట్లాడారు. బుధవారం మధ్యాహ్నం నుంచి పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు భరోసా ఇచ్చారు. పలు గ్రామాలకు చెందిన పలువురు పింఛన్లు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని వినతులు ఇచ్చారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్తు ఇవ్వడంతోపాటు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు బాన్సువాడలో మంగళవారం విద్యుత్తుశాఖ అధికారులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్తుశాఖ డీఈ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్తు ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యుత్తు శాఖ సిబ్బంది పనితీరును మెచ్చుకొని ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు శ్రీనివాస్, జాకీర్ అలీ, కార్మిక నాయకులు సాయికుమార్, ప్రమోద్‌రెడ్డి, మేయర్, బలరాం, గంగారాం, అలీ తదితరులు ఉన్నారు.



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అధికారులు

వృద్ధుడు అదృశ్యం

వర్ని, (రుద్రూర్), న్యూస్‌టుడే: మండలంలో ఒక వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఏఎస్సై రజాక్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సత్యనారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని కోటయ్యక్యాంప్ గ్రామానికి చెందిన వేమనపల్లి క్రిష్ణారావు (60) గత ఏడాది డిసెంబరు 30న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. అయినా ఆచూకీ లభించలేదు. దీంతో వర్ని పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



క్రిష్ణారావు

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి

ఎక్లాస్‌పూర్(కోటగిరి), న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్యంపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈవోపీఆర్డీ బాలగంగాధర్ సూచించారు. ఎక్లాస్‌పూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్య పనుల నిర్వహణ బాధ్యత కార్యదర్శులదేనన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలు సభ దృష్టికి తీసుకొచ్చారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టును భర్తీ చేయాలని కోరారు. పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణాలను చేపట్టాలన్నారు. విద్యార్థులు ఆడుకునేందుకు ఆటస్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాఠశాలను విశాలమైన స్థలంలోకి మార్చాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి సంజీవ్‌కుమార్, కార్యదర్శి బాల్‌రాజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలలకు ప్రతి ఏడాది 10 శాతం ఫీజులు పెంచుకోవాలని నివేదిక ఇచ్చిన తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలని ఎన్ఎస్‌యూఐ నాయకుడు సంగమేశ్వర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులు నియంత్రించాల్సిన కమిటీ వారికి అనుకూలంగా నివేదిక ఇవ్వడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఇలాంటి కమిటీని రద్దు చేసి ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

గోమాతకు అంత్యక్రియలు

వర్ని, జలాల్‌పూర్(రుద్రూర్), న్యూస్‌టుడే: మండలంలోని జలాల్‌పూర్ హనుమాన్ మందిరానికి చెందిన గోమాత సోమవారం రాత్రి అస్వస్థతకు గురై మృతి చెందింది. పశు వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఈ ఘటన చోటు చేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఉదయం గోమాతకు గ్రామస్థులు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ఊరేగింపు జరిపి శివారులో ఖననం చేశారు. పార్టీలకతీతంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ

విద్యార్థికి నివాళి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: విహారయాత్రలో ప్రమాదవశాత్తు మృతిచెందిన విద్యార్థి సందీప్‌కు మంగళవారం బాన్సువాడలో విద్యార్థి సంఘాల నాయకులు నివాళులు అర్పించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కళాశాల, పాఠశాలల యాజమాన్యాలకు సూచించారు.

కలెక్టర్ సార్ కనుకరించండి


బీర్కూర్‌లో నడి రోడ్డుపై బిక్షాటన చేస్తున్న దివ్యాంగుడు

క్లిక్... క్లిక్

బీర్కూర్, న్యూస్‌టుడే: కొందరికి కాళ్లు, చేతులు అన్ని ఉన్నా ఎలాంటి శ్రమ పడకుండా డబ్బుల కోసం బిక్షాటన చేసే వారిని చాలా మందిని చూస్తుంటాం. కానీ బాన్సువాడ పట్టణానికి చెందిన సాలం చౌవుస్ రైలు ప్రమాదంలో తన నడుము, కాళ్లు పోగొట్టుకుని దివ్యాంగుడిగా మారాడు. గతంలో ఇతనికి పింఛన్ వచ్చేది. ప్రస్తుతం 9 నెలల నుంచి ఫించన్ రావడం లేదని అధికారుల వద్దకు వెళితే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి, చెల్లి ఇద్దరిని పోషించడానికి నడుము, కాళ్లు లేకున్నా ఇలా రోడ్లపైన బోర్లుకుంటూ అన్ని ఊర్లు తిరుగుతూ కుటుంబ పోషణకు బిక్షాటన చేస్తుంటారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలో నడి రోడ్డుపై కింద పడుతూ బోర్లుకుంటూ బిక్షాటన చేస్తున్న దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

నాలుగు గ్రామాల్లో గ్రామసభలు

ఇబ్రహీంపేట్, బోర్లం, సోమేశ్వర్, కోనాపూర్(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ఇబ్రహీంపేట్, బోర్లం, సోమేశ్వర్, కోనాపూర్ గ్రామాల్లో మంగళవారం సర్పంచులు లక్ష్మి, శాంత, పద్మ, కేళీబాయి అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ముందుగా కార్యదర్శులు మూడు నెలలకు సంబంధించిన ఆదాయ వ్యయాలను చదివి వినిపించారు. సోమేశ్వర్‌లో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. ఈ సభలలో కార్యదర్శులు రవి, దుర్గాప్రసాద్, అనిత, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్ మండల కేంద్రంలోని హరిజన వాడలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో భరత్‌కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు.

చిన్నారులను ఆరోగ్యవంతులుగా చేయాలి


బీర్కూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను తూకం వేసి బరువులను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు కళావతి

బీర్కూర్,న్యూస్‌టుడే: పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి వారిని ఆరోగ్యవంతులుగా మార్చాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు కళావతి అన్నారు. మంగళవారం బీర్కూర్ మండల కేంద్రంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన 'జబ్బ కొలత కార్యక్రమం పనితీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు, బరువుల కొలతలు వేసి చూశారు ఐదేళ్ల లోపు చిన్నారులు బరువు తక్కువగా బలహీనంగా ఉన్న వారికి 30 రోజులు గుడ్లు, సాయంత్రం అల్పాహారం పెట్టాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. ఇందులో అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, శివజ్యోతి ఉన్నారు.

పోరుగర్జనకు తరలిరావాలి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: హైదరబాద్‌లో ఈ నెల 7న నిర్వహించ తలపెట్టిన చాకలి పోరుగర్జనకు తరలిరావాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగయ్య పిలుపునిచ్చారు. బాన్సువాడలో మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ శ్రీలక్ష్మి 31 జిల్లాల మహాపాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సాయిలు, సంజీవ్, మొగులయ్య, హన్మాండ్లు, పర్వయ్య, మారుతి తదితరులు ఉన్నారు.

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం


రాంపూర్‌తండాలో పాలిహౌజ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రాంపూర్‌తండా(బాన్సువాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోందని అందిస్తోందని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పోచారంతండాలో ఇద్దరు రైతులకు మంజూరైన పాలిహౌజ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉద్యాన శాఖ ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడానికి పాలిహౌజ్ నిర్మాణానికి భారీ సబ్సిడీలు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు 95 శాతం సబ్సిడీపై పాలిహౌజ్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. రైతుల ఇంట సిరులు కురిపించే ఉద్యాన పంటల సాగుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. వ్యవసాయంలో మామూలు పంటలు వేసుకుంటే తక్కువ లాభం వస్తుందని, పాలిహౌజ్ ద్వారా రాయితీని ఉపయోగించి చిత్తశుద్ధితో పని చేస్తే వందశాతం ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అంజయ్య, ఎంపీటీసీ సభ్యుడు విజయ్‌గౌడ్, సొసైటీ అధ్యక్షులు ఎర్వాల కృష్ణారెడ్డి, బలరాంనాయక్, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్కోల్, దేశాయిపేట్(బాన్సువాడ గ్రామీణం): గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రూ. కోట్ల నిధులు కేటాయిస్తుందని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో మత్స్యకారుల సంఘ భవనం, పోచారంతండాలో పుస్తక నిలయం, తాడ్కోల్ గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, పుస్తక నిలయం, 50 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం, బోయి సంఘ భవనం, సీసీ రోడ్లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. అద్దె ఇళ్లు, పూరి గుడిసెల్లో ఉంటున్న ప్రతి ఒక్కరికి రెండు పడక గదుల ఇళ్లు అందజేస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో 50 రెండు పడక గదుల ఇళ్లు మంజూరయ్యాయని అవసరమైతే మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచి గంగారాం, సొసైటీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ సంపత్, ఉపసర్పంచి వెంకట్‌రెడ్డి, ఏపీఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ పట్టణం: పట్టణంలో మంగళవారం పూసల సంఘం సభ్యులు మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో తెరాసలో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువా వేసి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు తెరాసలో చేరడానికి ఆసక్తిగా ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లింబాద్రి, తెరాస నాయకులు ఎజాజ్, గంగాధర్, మోహన్‌నాయక్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, బాబా, దాసరి శ్రీనివాస్, నార్ల ఉదయ్, బుల్లేట్ రాజు, హకీం తదితరులు ఉన్నారు.

అలరించిన తెలంగాణ సాంస్కృతిక సంబరాలు


. విద్యార్థులతో కలిసి సంబరాలు తిలకిస్తున్న మంత్రి పోచారం

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఆటా పాటలతో పాఠశాల, కళాశాల విద్యార్థులు అలరించారు. మంగవారం రాత్రి బాన్సువాడ పట్టణంలోని బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నార్లసురేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి వెలిగించారు. అనంతరం ఆయన ప్రజలకు, విద్యార్థులకు అభివాదం చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాల విద్యార్థులు భారీ సంఖ్యలో వచ్చారు.

సంస్కృతిని చాటి చెప్పారు...మంత్రి పోచారం

తెలంగాణ సంస్కృతిని విద్యార్థులు మరోసారి చాటి చెప్పారని వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆటాపాటలతో తెలంగాణ వాదాన్ని వినిపించాం.. విద్యార్థులు మరోసారి తెలంగాణ చరిత్రను చాటిచెప్పడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


విద్యార్థుల నృత్యాలు

గర్భిణులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం

బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణులకు అమ్మఒడి కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 44 మంది గర్భిణులకు హిమోగ్లోబిన్, హెచ్ఐవీ, రక్తపోటు, మూత్ర పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారి దిలీప్‌కుమార్ తెలిపారు. రక్తహీనత ఉన్న 15 మందికి ఐరన్ ఇంజక్షన్లు ఇచ్చారు. 11 మంది గర్భిణులకు మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో బాన్సువాడ, నిజామాబాద్ ప్రభుత్వాస్పత్రులకు సిఫార్సు చేశారు.

పాత రోజులు పోయాయి..

సంబాపూర్, దామరంచ (బీర్కూర్), న్యూస్‌టుడే: భూ దస్త్రాల ప్రక్షాళన ద్వారా పట్టాదారులకు అన్ని విధాలుగా సమస్యలు తొలగిపోయినట్లేనని ఇక నుంచి రైతులు తహసీల్దారు కార్యాలయాలకు తిరగనక్కర్లేదని ఆర్డీవో కార్యాలయం పరిపాలన అధికారి వెంకట్రావ్, తహసీల్దారు కిష్ట్యానాయక్ అన్నారు. మంగళవారం బీర్కూర్ మండలంలోని సంబాపూర్, నాగాపూర్, చిన్నదామరంచ గ్రామాల్లో వందశాతం చేతిరాత పహాణీల్లో తప్పుల్లేకుండా దస్త్రాలను పరిశీలన చేసి పూర్తి చేయడంతో 1034 మంది రైతులకు చివరి వన్‌బీ పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పట్టాదారు పాసు పుస్తకంలో రైతుల పేర్లు, ఇంటి పేరు తప్పులు విస్తీర్ణంలో తేడా వంటి సమస్యలుండేవని అవి ప్రస్తుతం భూ ప్రక్షాళన ద్వారా తొలగిపోయాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ మోహన్, సర్పంచి శంకర్, పీఐసీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు, వీఆర్వో హన్మాండ్లు పాల్గొన్నారు.

తప్పనిసరిగా పరిశీలన చేయించాలి

బీర్కూర్, న్యూస్‌టుడే: బీర్కూర్, తిమ్మాపూర్, వీరాపూర్ గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్, ఆయాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బుధవారం ఉదయం 11 గంటలకు బాన్సువాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో నకలు ధ్రువీకరణ పత్రాలతో పాటు నిజ ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయించుకోవాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు కళావతి అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీల్లో దరఖాస్తుదారులు సంతకాలు చేయించుకుని ముఖాముఖి కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.

ఆశా కార్యకర్తల విధులపై శిక్షణ

బీర్కూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం బీర్కూర్, నస్రుల్లాబాద్ మండలాలకు చెందిన ఆశా కార్యకర్తలకు విధులు, బాధ్యతలపై ఆశా నోడల్ మండలాధికారిణి కృష్ణవేణి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యకర్తలు నిర్వర్తించాల్సిన 17 అంశాలపై అవగాహన కల్పించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

బీర్కూర్, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కంటి సంబంధిత వ్యాధులున్న 25 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ముగ్గురికి కంటి దృష్టిలోపం ఉన్నట్లు కంటి వైద్య నిపుణులు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు కిషోర్, కోశాధికారి గాలయ్య, కార్యదర్శి రవీందర్‌జెట్టి, తదితరులు పాల్గొన్నారు.